# ఎస్‌టి వర్గీకరణ అమలుచేయాలని కలెక్టర్‌కు వినతి

**-జిల్లా యానాదుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి శివ శంకర్**




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక కార్యక్రమంలో భాగంగా యానాదుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి శివ శంకర్ జిల్లా కలెక్టర్ కు ఎస్టీ వర్గీకరణ అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. సుప్రీంకోర్టు ఎస్ టి వర్గీకరణ అమలు చేయాలని నిర్ణయించడంతో ఆ సందర్భంలోనే ఎస్ టి వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఈరోజు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల మంది జనాభా ఉన్న యానాదులు విద్య ఉద్యోగ ఆర్థికపరంగా చాలా వెనకబడి ఉన్నారన్నారు.ఎస్ టి వర్గీకరణ జరిగితే యానాదులకు సంక్షేమ పథకాలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు వెనకబడిన యానాదులకు అందుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సికోలి బాలాజీ యానాదులు పాల్గొన్నారు.


సూర్య 18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


# సమష్టి సహకారంతో విశ్వవిద్యాలయ అభివృద్ధి

**- వైవీయూ నూతన ఉపకులపతి ఆచార్య ఫణతి ప్రకాష్ బాబు**



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** విశ్వవిద్యాలయ సమగ్ర ప్రగతిని దృష్టిలో ఉంచుకొని అందరి సహకారంతో అభివృద్ధి పథంగా తీసుకెళ్లేందుకు శాయశక్తుల కృషిచేస్తానని యోగివేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య ఫణతి ప్రకాష్ బాబు స్పష్టం చేశారు. సోమవారం యోగి వేమన విశ్వవిద్యాలయం వీసీ చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. నూతన ఉపకులపతి ఆచార్య ప్రకాష్ బాబుకు రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి,వై ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ రమణయ్య, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు స్కాలర్లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.అనంతరం నూతన ఉపకులపతి ఆచార్య ప్రకాష్ బాబు మాట్లాడుతూ విశ్వ విశ్వవిద్యాలయాన్ని అధ్యయనం చేసి ప్రభుత్వ సహకారంతో నిధులను తెస్తామన్నారు. బోధన పరిశోధన అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుంటామని స్పష్టం చేస్తూ పరిశోధనలు ఆగిపోతే ప్రగతి ఉండదన్నారు.ఈ విశ్వవిద్యాలయంలో భాగమైనందుకు నేను చాలా సంతోషంగా ఉన్నానని అలానే గర్వపడుతున్నానన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఎలాంటి మార్పులు, నిర్ణయాలు తీసుకునేందుకు తాను సిద్ధమన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పూర్వపు ఇన్చార్జి విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ పి సరిత, వివిధ విభాగాల డీన్లు ఆచార్య ఏజి దాము, ఆచార్య రమాదేవి, ఆచార్య వై సుబ్బరాయుడు, ఆచార్య చంద్ర ఓబుల్ రెడ్డి, ఆచార్య రఘు బాబు, డైరెక్టర్లు లక్ష్మీ ప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కే ఎస్ వి కృష్ణారావు, సిబ బ్రౌన్ గ్రంథాలయ విశ్వవిద్యాలయ సంచాలకులు ఆచార్య పార్వతి పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, ఆచార్య చంద్రమతి శంకర్, డాక్టర్ మాదక్క, కొండపల్లి సుబ్బారావు, ముబీనా బేగం,డాక్టర్ ప్రమోద, అధ్యాపకులు విద్యార్థులు స్కాలర్లు పాల్గొన్నారు.

# ప్రజలే హోదా ఇవ్వలా... మేమెలా ఇస్తాం..





- -ప్రతి పక్ష హోదా కోసం పోరాటమా?
- -శాసన సభ్యత్వం పోకూడదు అని అసెంబ్లీ కి వచ్చావా?
- -మీ నియోజకవర్గ ప్రజలు కోసమైనా మాట్లాడవా?
- -హోదా ఉంటేనే సమస్యలు గుర్తుకు వస్తాయా?
- -గొప్ప గొప్ప నాయకులు ఏ హోదా లేకపోయినా ప్రజల కోసం గళమెత్తారు?
- -చట్టాల పై గౌరవం లేని వ్యక్తులు ఇలానే వ్యవహరిస్తారు,,,,
- -వైఎస్.జగన్‌పై ధ్వజమెత్తిన చమర్తి



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రజలు ఇవ్వని హోదా మేమెలా ఇస్తామని, ప్రజలే మిమల్ని పనికి రారు అని చెప్పి 11 సీట్లకు పరిమితం చేస్తే వారి తీర్పును మేము గౌరవించకుండా మీకు ప్రతిపక్ష హోదా ఎలా ఇవ్వగలమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సోమవారం టిడిపి పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో మిగతా 2లో



# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**-జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**

**కడప, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీతగడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా మిగతా 2లో

# దళిత గ్రామాల అభివృద్దే లక్ష్యం

**-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్:** దళిత గ్రామాల అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సోమవారం నాడు రాజంపేట మండలం,సీతారామపురం దళితవాడలను టిడిపి సర్పంచ్ ధరూరు చైతన్య నాయుడు ఆహ్వానం మేరకు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ దళిత గ్రామాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని,అతి త్వరలో నియోజక వర్గం లో అన్ని దళిత గ్రామాలకు మౌలిక మిగతా 2లో





# లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన అధికారి

**-70 వేలు స్వాధీనం...విలేకరుల సమావేశంలో ఏసీబీ డిఎస్పి ప్రశాంతి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారి కృష్ణను సోమవారం కడప ఏసీబీ డిఎస్పి జెసి ప్రశాంతి 70 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన చేనేత కార్మికుడు తారా చంద్ర విజయలక్ష్మి హ్యాండ్లూమ్స్ ప్రొడక్షన్ కంపెనీ ఏర్పాటు చేసుకునేందుకు గత నవంబర్లో జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అధికారి కృష్ణయ్యకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దరఖాస్తును మిగతా 2లో

## ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి
### -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధి కారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ను ప్రభుత్వం సీరియస్గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్-ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించా లన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డి సి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్ణయం భేకాతరు



**పుల్లంపేట మేజర్ న్యూస్:** రామక్కపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 547నందు ఉన్న గ్రామ కంఠం నందు సత్తెమ్మ తల్లి స్థలమును కబ్జా చేసిఉన్నారు. 23-07-2023 రెవెన్యూ అధికారుల సమక్షంలో సత్తేమ్మ కు సంబంధించిన స్థలమును గుర్తించి సర్వే హద్దులు నాటడం జరిగినది. కానీ 22-2-2025వ తేదీన ఆకేపాటి రామచంద్రారెడ్డి రెవెన్యూ అధికారులకు గాని,గ్రామస్తులకు గాని తెలుపకుండా గతంలో రెవెన్యూ అధికారులు నాటిన సర్వే హద్దులను భేఖాతరు చేసి తొలగించడం హేయమైన చర్య అని రెవెన్యూ అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి సత్తేమ్మ తల్లి స్థలవివాదాన్ని పరిష్కరించాలని గ్రామస్తులందరు ఆర్డీవోకి వినతిపత్రం అందించడం జరిగినది.

## అంగరంగ వైభవంగా పుల్లయ్య స్వామి ఊరేగింపు





**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ జగద్గురు వెంకట రాజయ్య పుల్లయ్య స్వామి 29వ ఆరాధన మహోత్సవం సందర్భంగా సోమ వారం రోజున అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు ఘనంగా జరిగాయి గ్రామ పెద్దలు యువత పాల్గొని శ్రీశ్రీశ్రీ పుల్లయ్య స్వామికి తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి భాకరాపేట గ్రామంలో స్వామి వారి ఊరేగింపు జరిపారు అనంతరం భాకరాపేట శివాలయం నందు అన్నదాన కార్యక్రమం జరిగింది అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మరియు యువత గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**(మొదటి పేజీ తరువాయి)**స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరఖాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన అధికారి

**(మొదటి పేజీ తరువాయి)**ప్రాసెస్ చేసి డిప్యూటీ డైరెక్టర్ విజయవాడ కార్యాలయానికి పంపేందుకు 1.50 లక్షలు ఇవ్వాలని తారాచంద్రాకు అధికారి కృష్ణ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మొదటి విడతగా 70 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో తారా చంద్ర సోమవారం నాడు 70 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారని ఏసీబీ డి.ఎస్.పి తెలిపారు. కడపలో కేసు కూడా రిజిస్టర్ అయినట్లు డిఎస్పీ తెలిపారు. డిజీ ఏసీబీ ఆదేశాల మేరకు పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ఏసీబీ అధికారుల టీం పాల్గొన్నారు.

## దళిత గ్రామాల అభివృద్దే లక్ష్యం



**(మొదటి పేజీ తరువాయి)**వసతుల కల్పన కు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అభివృద్ధి చేస్తామని,దళితులను ఓట్ల కోసం కాకుండా వారి భవిష్యత్తు బాగుపడేలా ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్య నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, కళాధర్,రెడ్డయ్య నాయుడు, రామారావు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భైరవగుట్ట సర్కిల్ నందు శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలంలోని రాయచోటి, రాయవరం, పింఛ, రాజంపేట రోడ్లకు కూడలిలో భైరావగుట్ట సర్కిల్ నందు శ్రీ ఆంజనేయస్వామి గుడి ఎదుట మాజీ సర్పంచ్ రుద్రరాజు రాజమనోహర్ రాజు (డీలర్ రాజ)ఆధ్వర్యంలో శ్రీ వీరంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభోత్సవం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. తదనంతరం అన్నసంతర్పణలో భక్తాదులకు మరియు ప్రజలకు బోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, డాక్టర్ బలరామ రాజు, మాజీ సర్పంచ్ పింఛ ప్రాజెక్ట్ చైర్మన్ కె సుబ్బరామరాజు, మాజీ సర్పంచ్ టి రాజగోపాల్, తెలుగుదేశం నాయకులు వెంకటేష్ నాయుడు, దామోదర్ నాయుడు,కాంచన రెడ్డయ్య, జనసేన నాయకులు జి.శ్రీనివాసరాజు, నంద్యాల సిద్దయ్య, ప్రతాప్ రెడ్డి, మాధురి విద్యాసంస్థలు అధినేత రెపన సుధాకర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము నాయక్,జేసీబీ వెంకటేష్ పలువురు ప్రముఖులు, కూటమి శ్రేణులు, మిత్రులు, శ్రేయోభిలాశలు, భక్తులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## ప్రజలే హెూదా ఇవ్వలా.. మేమెలా ఇస్తాం...

**(మొదటి పేజీ తరువాయి)**ఆయన పాత్రికేయ సమావేశం లో మాట్లాడుతూ ప్రతిపక్ష హెూదా లేకున్నా అనేకమంది గొప్పగొప్ప నాయకులు రాణించారని, ఏపీ అసెంబ్లీలో వెంకయ్యనాయుడు, జయపాల్ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నేతలెందరో ప్రజా సమస్యల్ని సమర్థవంతంగా సభ దృష్టికి తేగలిగారని, లోక్ సభలో వాజ్పాయ్ ప్రతిపక్ష హెూదా లేకున్నా దేశ సమస్యల్ని సమర్థవంతంగా సభ దృష్టికి తేగలిగారని, 2004 లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 స్థానాలే గెలిచిందని, ప్రతిపక్ష హెూదా రావాలంటే 55 ఎంపీలు అవసరం ఉన్నా, ప్రతిపక్ష హెూదా లేకున్నా రాహుల్ గాంధీ లోక్ సభకు హాజరై దేశసమస్యలు సభ దృష్టికి తెచ్చారనీ, ప్రజల సమస్యలపై ధ్యాస వున్నా, చట్ట నిబంధనలపై గౌరవం వున్నా జగన్ అసెంబ్లీకి హాజరయ్యేవారని. జగన్కు కావాల్సింది హెూదాతప్ప ప్రజా సమస్యలు కాదనీ, అందుకే అసెంబ్లీకి ఇన్నాళ్లు రాకుండా,శాసనసభా సభ్యత్వం పోతుందనే భయంతో నేడు జగన్ శాసనసభకు హాజరవుతున్నారు తప్ప ప్రజలకోసం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలివ్వని హెూదాను కోరుకోవడం ఆయన నియంత ధోరణిని స్పష్టం చేస్తున్నదని,జగన్ రెడ్డి నీ నాటకాలు ప్రజలందరూ చూస్తున్నారు, అసెంబ్లీకి హాజరు కాకపోతే శాసన సభ్యత్వం రద్దు అవుతుందని అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష హెూదా లేదు అని వెళ్ళిపోయావంటే నీకు పదవులు అంటే ఎంత వ్యామోహమో, ఎంత పిచ్చో అర్థమవుతుందని మాజీ ముఖ్యమంత్రి పై విమర్శలు గుప్పించారు. అనేక మంది గొప్ప గొప్ప నాయకులు ఏ హెూదా లేకపోయినా, ఎన్నికలలో ఓటమి ఎదురైనా, ప్రతిపక్ష హెూదాకు నోచుకోకపోయినా ప్రజా సమస్యలపై, వారి ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పోరాడి ప్రభుత్వం దృష్టికి ఆ సమస్యలను తీసుకువచ్చి గొప్ప నాయకులు అనిపించుకున్నారనీ, అయితే ఐదేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి మాత్రం తనకు ప్రతిపక్ష హెూదా ఇస్తేనే ప్రజా సమస్యలపై మాట్లాడుతానని, అసెంబ్లీలో తన గళం వినిపిస్తానని చెప్పడం చూస్తుంటే ఆయన ఎలాంటి నాయకుడో అర్థమవుతుందని,జగన్ రెడ్డి నాటకాలు చూస్తుంటే రాజకీయాలంటే సినిమాలలో నటిస్తే బాగుంటుందని ఆయన ఎద్దేవా చేశారు.కనీసం ఎన్నో ఏళ్లుగా రాజకీయ బిక్ష పెడుతున్న పులివెందుల ప్రజల కోసమైనా జగన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి ప్రజల అభివృద్ధి కోసం మాట్లాడుతారు అనుకొని ఆశ పడ్డ వారు జగన్ రెడ్డి వ్యవహారం చూసి ఆశ్చర్యపోతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రూరల్ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డేయ్య నాయుడు, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, ధరూరు చైతన్య నాయుడు, కళాధర్, నాగేంద్ర తులసి, ఐటిడిపి మేడ ముని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయ వేధింపులకు, నిర్లక్ష్యంకు వ్యతిరేకంగా త్వరలో మౌన దీక్ష

**- మల్లూరు రెడ్డివరప్రసాద్, రాష్ట్ర మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్**

**చిన్నమండెం మేజర్ న్యూస్:**రీ సర్వే సమస్యలు, రెవిన్యూ అధికారుల తప్పుడు పనుల వల్ల వేధింపులకు, నిర్లక్ష్యం కు గురవుతున్న రైతుల పక్షాన, బాధితులకు అండగా, ఒక బాధితుడిగా త్వరలో మౌన దీక్ష కు దిగబోతున్నట్టు మాజీ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లూరు రెడ్డివరప్రసాద్ తెలిపారు. ఆఖరికి రాష్ట్ర ముఖ్య నేత, మన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఇచ్చిన లెటర్ల ను కూడా పరిగణలోకి తీసుకోకుండా వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. అధికారులు తప్పులు చేస్తే రైతులు వాళ్ళ చుట్టూ తిరగాల్సి రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రీ సర్వే సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి లంచాల వసూళ్లకు కౌంటర్లు ఓపెన్ చేసారని మండిపడ్డారు. భూమి ఒకరిదైతే పరిహారం ఇంకొకరికి చెల్లించారని మండిపడ్డారు. రెవిన్యూ అధికారులు చేస్తున్న తప్పులకు భూములు ఉన్న రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారుల లీలలను ఒక్కసారి చెప్పుకుంటే కాలువ ఒక భూమి లో పోతే ఇంకో భూమి ని ప్రోహిబిటెడ్ లిస్ట్ లో రాసారన్నారు. కాలువ ఒక సర్వే నెంబర్ లో పోతే ఇంకో సర్వే నెంబర్ భూమి ని సేకరించినట్టు బ్లాక్ చేసారన్నారు. చేసిన తప్పులు సరిదిద్దమని అడుగుతుంటే నెలల తరబడి తిప్పుకుంటున్నారని మండిపడ్డారు. మ్యూటేషన్ పేరుతో ఒక్కో నెంబర్ ఇంత అంటూ రేట్ కట్టి రైతులను లూటి చేస్తున్నారని దుయ్యాబట్టారు. చిన్నమండెం తహసీల్దార్ కార్యాలయం ఒక చెత్త కుప్పలా మారిందని పదే పదే ఫైల్స్ పోయాయాంటూ కథలుచెప్పి రైతులచెప్పులు అరిగేలా తిప్పుకుంటున్నారన్నారు.

# బిసిలకు పెద్దపీట వేసిన ఘనత మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డిదే

– మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం – వైకాపా స్టేట్ బిసి సెల్ జాయింట్ సెక్రటరీ గెవన్నకు శుభాకాంక్షలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బిసిలకు పార్టీలకు అతీతంగా సాయం చేసిన ఏకైక సిఎం జగన్మోహన్ రెడ్డి అని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వ యకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.వైసీపీ స్టేట్ బిసి సెల్ సెక్రటరీగా నియమితులైన గెవన్న సోమవారం మదనపల్లె వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్ ను మర్యాద పూర్వకంగా కలసి తన నియమకానికి సహకారం అందించినం దుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మదును దుశ్శాలువతో సన్మానించి, పూలమాలలు,పూల బోకేలు అందిం చారు .అనం తరం పెద్ద సంఖ్యలో విచ్చేసిన నాయ కులు, కార్య కర్తలను ఉద్దేశించి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికా రంలో ఉన్న సమయంలో బిసిలకు అన్నింటా ప్రథమ ప్రాధాన్యతనివ్వడం జరిగిందన్నారు.బిసిల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించడం జగన్మోహన్ రెడ్డికే సాధ్య మైందని కొనియాడారు. మదనపల్లె నియోజకవర్గం, రామసముద్రం మండలం, చొక్కాం డ్లపల్లె గ్రామ పంచాయతీ కనగాని గ్రామానికి చెందిన బిసి నాయకులు,సర్పంచ్ భర్త గెవన్న పార్టీ బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేశారని, ఆయనను వైసీపీ స్టేట్ బిసి సెల్ సెక్రటరీగా నియమిం చడంతో మదనపల్లె నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకునిగా గెవన్న పనిచేస్తున్నారని,గత ఎన్నికలలో క్రియా శీలకంగా పని చేశారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా గెవెన్న మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గంలో సమన్వయకర్తనిస్సార్అహమ్మద్సూచనలు సలహాలు మేరకు రామసముద్రం మండలంలో వైసీపీ పార్టీ బలోపేతంకోసంతనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో పర్యటించి వైసిపిని పటిష్ట పరిచేలాకార్యకర్తలతోసమావేశాలుఏర్పాటు చేస్తా మని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో ఏఐడిఎస్ అసోసియేషన్ ప్రారంభం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అం గళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు ఏఐడీఎస్ బ్రాంచ్ విద్యార్థులకు ఉపయోగ పడేటట్లు విటు అసోసియేషనుని సోమవారం ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్చుసాకంపెనీనుంచిగుణవతి ముఖ్య అతిథులుగా పాల్గొని అఔసియేషన్ ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా గుణవతి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద విద్యార్థులకు అవ గాహన కల్పించారు.అనంతరం ఏఐడిఎస్ హెచ్ఓడి డాక్టర్ హేమశ్రీ మాట్లాడుతూ విటు అసోసి యేషన్ నందుచాలా సాఫ్ట్వేర్‌కంపెనీల ప్రతి నిధులు పాల్గొంటా రని వారి ద్వారా వివిధ టెక్నికల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. రమణా రెడ్డి మాట్లాడుతూ ఏఐడీఎస్ విద్యార్థులను అధ్యా పకులను అసోసియేషన్ ప్రారంభించినందుకు అభినం దించారు.కళాశాల ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లా డుతూతరచూఇలాంటి కార్యక్రమాలు జరగా లని దీని ద్వారా విద్యార్థులు కొత్త టెక్నాలజీని నేర్చు కొని భవిష్యత్తుకు బంగారుబాటలు వేసు కోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో వర్చుసా సాఫ్ట్వేర్ కంపెనీ నుంచిశ్రీమతిగుణవతికళాశాల ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,కళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్‌డి.రమణా రెడ్డి, అధ్యాపకులు ఏఐడీఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో మదనపల్లెకి విచ్చేసిన బందెల గౌతమ్ కుమార్

– పట్టణంలో భారీ ర్యాలీతో అఖండ స్వాగతం పలికిన ఆ పార్టీ శ్రేణులు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బందెల గౌతమ్ కుమార్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి సారిగా సోమవారం మదనపల్లెకి విచ్చేశారు.ఈ సందర్భంగా బిఎస్పీ శ్రేణులు భారీర్యాలీతో అఖండ స్వాగతం పలికారు.దేశంలో మూడవ అతిపెద్ద జాతీయ పార్టీ అయిన బహుజన్ సమాజ్ పార్టీకి అతి చిన్న వయసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధ్యక్షులుగా ఎన్నికవ్వడం జరిగింది. మదనపల్లి నుండి మొదటిసారిగా జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా బందెల గౌతమ్ కుమార్ ఎంపికవ్వడం పట్ల స్థానికంగా ఆ పార్టీ శ్రేణులు, ఇతర వర్గాలుమదనపల్లె ప్రాంత ప్రజలలో హర్షం వ్యక్తం అవుతొంది.రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా బందెల గౌతమ్ కుమార్ మదన పల్లికి వచ్చిన సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా భారీ ఎత్తున కార్లు,ద్విచక్ర వాహనాలతో ర్యాలీతో స్వాగతం పలికారు.స్థానిక బెంగుళూరు రోడ్డు నక్కలదిన్నె మునిసిపాలిటీ బోర్డు వద్ద నుండి పార్టీశ్రేణులురాష్ట్రఅధ్యక్షులకు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుండి వాహన శ్రేణితో ర్యాలీగా కాలనీ గేట్,హెడ్ పోస్టాఫీస్,బెంగళూరు బస్టాండ్, టౌన్ బ్యాంక్ సర్కిల్,ఆర్టీసీ బస్టాండ్ అంబేడ్కర్ సర్కిల్, గొల్లపల్లి అంబేడ్కర్ సర్కిల్, మాయాబజార్, నీరుగట్టువారి పల్లి,ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా సొసైటీ కాలనీ బిఎస్పి కార్యాలయం అక్కడ నుండి గాంధీ పురంలోని ఆయన స్వగృహం వరకు ర్యాలీ ముం దుకు సాగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్య క్షులు బందెల గౌతమ్ కుమార్ పుర ప్రజలకు,పార్టీ శ్రేణు లకు అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు.తన రాక ను పురస్కరించుకొని పార్టీ శ్రేణులు అఖండ స్వాగ తంఏర్పాటుచేయడం పట్ల పార్టీ నాయ కులకు, కార్యకర్తలకుఅభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగాపార్టీని క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకుబలోపేతంచేసిఅధికార పార్టీ వైఫల్యాలు ఎండ గట్టడంతోపాటుప్రజలగొంతుకైప్రభుత్వాన్ని నిల దీసి పేదలకున్యాయంజరిగేలాచూస్తామని ఆయ నస్పష్టం చేశారు. కార్యక్ర మంలో బిఎస్పీ శ్రేణులు, ప్రజా సం ఘాలు,బహుజన నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# మదనపల్లె టమోటోల కోసం జీఐ ట్యాగ్ దరఖాస్తు సమర్పణ

– మిట్స్ కళాశాల ఐ.పీ.ఎఫ్.సి మద్దతు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) మద్దతుతో మదనపల్లె టమోటాల కోసం భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ దరఖాస్తు సమర్పించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ విభిన్నమైన రుచి,ఆకృతిఆకర్షణీయమైన రంగుకు ప్రసిద్ధి చెందిన మదనపల్లె టమోటా,స్థానిక ఆర్థిక వ్యవస్థలో చాలా కాలంగా ప్రధానమైన వ్యవసాయ ఉత్పత్తి అని,ఈ ప్రాంతం యొక్క విలువైన వ్యవసాయ ఉత్పత్తి యొక్క ప్రత్యేక గుర్తింపును రక్షించడానికి మరియు ప్రోత్స హిం చడానికి,ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెలోని (యం - టమోటా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్) మదనపల్లె టమోటాలు కోసం భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం చెన్నైలోని భౌగోళిక సూచికలరిజిస్ట్రీ,ఐపీఆర్ కార్యాలయంలో అధికారి కంగా దరఖాస్తు చేసుకుందని ఆయన అన్నారు. మదనపల్లె టమాటాలును మదనపల్లె ప్రాంతానికి ప్రత్యేకంగా అనుసంధానించబడిన ఒక ప్రత్యేకమైన ఉత్పత్తిగా గుర్తించే లక్ష్యంతో రూపొందించిన ఈ దరఖాస్తును మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మేధో సంపత్తి సౌకర్యాల కేంద్రం (ఐ.పీ.ఎఫ్.సీ),మదనపల్లె,చట్టపరమైన మద్దతుతో దాఖలు చేశారు,ఇది జీఐ ట్యాగ్ ప్రక్రియకు చట్టపరమైన ప్రతినిధిగా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు.ఈ అధికార ప్రకటనకు మేము ఎంతో సంతోషిస్తున్నామని,ఈ అవకాశము మా కళాశాలకు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ అధికారక ప్రకటనలో అడ్వైసర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ శివయ్య పాల్గొన్నారు.

# మహాశివరాత్రి కై ముస్తాబైన శివుని ఆలయాలు

**పీలేరు మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా పీలేరు లని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం మెరిసే దీపాలతో ముస్తాబైనది. గత రెండు రోజులుగా ఆలయానికి రంగులు వేసి దేదీప్తమానంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనానికి క్యూలు ఏర్పాటు చేశారు. ఈ ఆలయానికి దాదాపు 500 సంవత్సరాల చరిత్ర ఉన్నది. గుప్తుల కాలంలో ఆలయాల అభివృద్ధిలో భాగంగా ఈ ఆలయాన్ని నిర్మించారు. దీనికి అప్పటి రాజులు మాన్యాలను కూడా కేటాయించారు. పీలేరు మండలంలోని శివరామపురం వద్ద ఏటిగట్టున కొలువుతీరిన శివాల యాన్ని రాజుల కాలంలో నిర్మించారు. ఈ ఆలయానికి మాన్యం భూములను కూడా కేటాయించారు. పీలేరు మదనపల్లి రోడ్డు లోని పించా నది ఒడ్డున ఉన్న ఆలయాన్ని రాజుల కాలంలో నిర్మిం చారు. ఈ ఆలయానికి కూడా మాన్యం భూములు ఉన్నాయి. పీలేరు మం డలం తలపల గ్రామం అడివిపల్లిలో గుండాల మల్లేశ్వర స్వామి ఆలయాన్ని అప్పట్లో నిర్మిం చారు. కలకడలోని జరికోనలో నిర్మించిన శివాలయాన్ని కూడా విద్యుత్ దీపాలతో దీప్తిమానంగా ఆలయ ధర్మకర్తలు అందంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనానికి క్యూలు ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్తలు మండలి పర్యవేక్షిస్తున్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

– 27 మంది విద్యార్థులకు ఉద్యోగాలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం టీవీఎస్ సుందరం ఫాస్టనర్స్ లిమిటెడ్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహిం చారు.ఇందులో భాగంగా కళాశాలలోని వివిధ విభాగాల నుండి 27 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 3 లక్షల రూపాయలు ఇవ్వబడుతుందని కంపెనీ హెచ్.ఆర్ మేనేజర్ సయ్యద్ హుస్సేన్ ధ్రువీకరించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్‌ఎస్.రామలింగారెడ్డిప్రసంగిస్తూఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వివరించారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు విద్యార్థులను అభినం దించారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ సి.మనోజ్ కుమార్,వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# హత్యరాల త్రేతేశ్వర స్వామి ఉత్సవ కమిటీ రద్దు

రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ : రాజంపేట మండల పరిధిలోని హత్య రాల శ్రీ కామాక్షి సమేత త్రేత్రేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వ హణ కోసం నియమించిన ఉత్సవ కమిటీని రద్దు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 21వ తేదీన ఉత్సవ కమిటీని నియమిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. ఒక్కరోజులోనే తిరిగి ఆయనే అభయన్నో పెట్టారు. ఉత్సవాల నిర్వహణఎండోమెంట్‌వారినిర్వహిస్తారా,లేదాకొత్తకమిటీనిమరలా ఎన్ను కొని ఉత్సవాలు నిర్వహిస్తారా అని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కరువు మండలాల్లో ఉపాధి కూలీలకు 150 రోజులు

డ్వామా, పి.డి. వెంకటరత్నం

**పీలేరు మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకింద.పీలేరుమండలంముడుపుల వేముల పంచాయతీ కుమ్మరపల్లి గ్రామం నందు సుబ్రహ్మణ్యం రైతు పొలంలో సోమవారం ప్రారంభించిన ప్రారంపాండ్‌పనితనిఖీచేయడమైనది.ఈసందర్భంగాకూలీలతో మాట్లా డుతూ కరువు మండలాలలో 150 రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందనికూలీలుఈఅవకాశాన్నిఉపయోగించుకోవాలని అదేవిధంగా రైతులుమామిడితోటలోపారంపాండ్ పనులను త్రవ్వు కోవాలని తెలిపారు. కార్యక్రమంలోడ్వామాపీడీ వెంటఅశోక్ రెడ్డి ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వం ఇంజనీరింగ్ కాలేజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వర్క్‌షాప్






**కురబలకోట,మేజర్ న్యూస్ :** విశ్వంఇంజనీరింగ్‌కాలేజ్‌లో మైక్రో సాఫ్ట్ భారత ప్రభుత్వసహకారంతో"ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్"పై సోమ వారం ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణా రెడ్డి తెలి పారు. ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌లుగా విశ్వం ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు హాజర య్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.ప్రతాప్ రెడ్డి (మైక్రోసాఫ్ట్ ఎఐ ఎంవీపీ డెవలపర్),ఎస్.ఎం అష్రఫ్ (హెచ్.ఆర్ ఆపరేషనల్ ఎనాలిస్ట్, క్యాప్జెమినీ),లింగరాజ్ బెన్ని (ప్రిన్సిపాల్ క్లౌడ్ కన్సల్టెంట్,ఎన్టిటి డేటా) హాజరై విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాము ఖ్యత, భవిష్యత్ అవకాశాలు,పరిశ్రమల్లో దీని వాడకంపై విస్తృతంగా వివరణ ఇచ్చారు.ఈ వర్క్‌షాప్‌లో బీటెక్ మూడవ సంవత్సరం మరియు ఎంబీఏ మొదటి,రెండవ సంవత్సరాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇం టెలిజెన్స్ పై వివరణాత్మక అవగా హన కల్పిం చడంతో పాటు,పరిశ్రమ అవసరాలు, ఉద్యోగ అవకా శాలు, తాజా ట్రెండ్స్ వంటి అంశా లనువివరించారు.ఈసందర్భంగాకళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ డి.రమణారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థులకుపరిశ్రమస్థాయిలో నైపుణ్యా లను పెంపొందిం చడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు.మైక్రోసాఫ్ట్‌భారత ప్రభుత్వ సహకా రంతోనిర్వహించిన ఈ వర్క్‌షాప్ విద్యా ర్థులకు అద్భుతమైనఅవగాహనకలిగించేలా ఉందనిపేర్కొ న్నారు.ఈవర్క్‌షాప్‌విజయవంతంగానిర్వహిం చేందు కు తోడ్పడిన కళాశాల యాజమా న్యానికి, అధ్యాపక బృందానికిరిసోర్స్‌పర్సన్లకుకళాశాలప్రిన్సిపాల్ డా. డి.రమణారెడ్డిప్రత్యేకకృతజ్ఞతలుతెలియ జేశారు. అల్యూమిని అసోసియేషన్ డీన్ డాక్టర్ శంకర్ నాయక్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వీరభద్రస్వామి వారి కళ్యాణోత్సవం



**– శ్రీ వీరభద్రస్వామి కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించిన హరితమ్మ , నిచ్చల్ నాగిరెడ్డి**
**– భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగరాదు: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మో త్సవాలో భాగంగా సోమవారం స్వామి వారి కళ్యాణోత్సవంఅంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ , తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి స్వామి వారికిపట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా అర్చక స్వాములు హరితమ్మ, నిచ్చల్ నాగిరెడ్డి ను పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి చెంతకు తీసుకెళ్లారు. వీరభద్రస్వామి బ్రహ్మో త్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన కళ్యాణోత్స వానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామివారికి పూజ లు చేశారు. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 5వ



తేదీ వరకు జరిగే శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మో త్సవాలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రి తెలిపారు.

# శ్రీ సాయి పాలిటెక్నిక్ కళాశాల జాతీయస్థాయి టెక్నికల్ సదస్సుకు స్పందన



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజ నీరింగ్ కళాశాలలో సోమవారం నాడు పాలిటెక్నిక్ (డిప్లమో) విద్యార్థిని విద్యార్థుల కోసం నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ సాయి సృజన- 2కే 5 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి వివిధ విభాగాల అధిపతులు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం వరుసగా నాలుగు సార్లు టెక్నికల్ ఫెస్ట్ నిర్వహించిన ఘనత శ్రీ సాయి కళాశాలకే దక్కుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచిం చారు. విద్యార్థిని విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో క్రమ శిక్షణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలనిసూచించారు.ఈ టెక్నికల్ ఫెస్టుకు ఉమ్మడి కడప చిత్తూరు జిల్లాల వివిధ కళాశాలల నుండి సుమారు 80 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు . ఈ టెక్నికల్ ఫెస్ట్ నందు మ్యాథమెటిక్స్ ,కెమిస్ట్రీ, ఫిజిక్స్ ,ఇంగ్లీష్ ,ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, సివిల్ విభాగాల నుండి వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులు పరిశోధన పత్రాలను సమర్పించారని టెక్నికల్ ఫెస్ట్ నందు పాల్గొనడం వలన వివిధ టెక్నికల్ నాన్-టెక్నికల్ అంశాలను ఒకేచోట ప్రదర్శించి చర్చిం చడం వలన తక్కువ సమయంలో అనేక అంశాలపై అవగాహన పెంపొందించుకుని, ఆత్మనూన్యత భావం తొలగిం చుకుని భావ ప్రకటన స్వేచ్ఛ కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంచుకుని బృంద చర్చల ద్వారా ఉద్యోగ ఉపాధిఉన్నతచదువులకోసం అవకాశాలను మెరుగు



పరుచు కోవడం కలుగుతుందని తెలియజేశారు. ఇలాంటి టెక్నికల్ ఈవెంట్స్ యందు పాల్గొనడం వలన వివిధ కళాశాలల విద్యార్థుల మధ్య సఖ్యత పెరిగి సమాచార మార్పిడి ద్వారా వివిధ అంశాలపై పట్టు సాధించగలరని అభిప్రాయపడ్డారు. వివిధ విభా గాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యా ర్థులకు జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను అంద జేశారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, పాలిటెక్నిక్ విభాగపు ఇంచార్జ్ వి.ప్రతాప్ రావు , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు సుబ్బారావు, ప్రేమ్ కుమార్, అరుణ, ఇక్బాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు సహకరించాలని కోరిన ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఐదు మండలాల కార్యకర్తలుకు మన నాయకుడు అడుగుజాడల్లో నడవడం మన అందరిబాధ్యత నాయకుడి మీద నమ్మకం ఉండాలి నాయకుడి మాటే మనబాట ఉదాహరణ గత 20సంవత్సరాలుగా గెలుపుకు నోచుకోని టీడీపీ పార్టీని గెలిపించుకోవాలి అని అధిష్టానం శ్రీ ముక్క రూపానందరెడ్డిని రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీఇంచార్జిగానియమించినదిచరిత్రను తిరగరాసి ఎన్డీఏ తరపున ఆరవ శ్రీధర్ ను ఎమ్మెల్యేగా గెలిపిం చికోవడం జరిగినది దానికి ప్రతిఫలం కూడా చైర్మన్ పదవి ఉమ్మడి కడప జిల్లాను ప్రణాళిక ప్రకారం డెవలప్మెంట్ చేస్తున్నారు ఆనమ్మకంతో ఎమ్మెల్సీ ఎన్నికలపై బాపట్ల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ,రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ని నియమించడం జరిగినది, అధినమ్మకం ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ఖాయం మెజారిటీ పై ఫోకస్ ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు సహకరించాలని కోరిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ముక్కా రూపానంద రెడ్డి బాపట్ల నియోజకవర్గ అబ్జర్వర్ శివ సాంబి రెడ్డి ,అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన ముక్కారూపానంద రెడ్డి.ఈ సందర్భంగా ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు





వేసేలా చూడాలని కోరారు,మీరు వేసే ప్రతి ఓటు మీ భవిష్యత్ కు పునాది ప్రజలపై ఇంత అభిమానం ఉన్న నాయకుడు దొరకడం మన అదృష్టం ,ఈ కార్యక్రమంలోబాపట్లనియోజకవర్గానికి సంబంధి ంచిన ఎన్డీఏ మండల స్థాయి నాయకులు, బూత్ ఇన్చార్జులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లి పంచాయతీ అమృత వారి పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పోలసాని సుబ్రమణ్యం గీతమ్మ ఆహ్వానం మేరకు వారి కుమారుడు శివ సంధ్యలనిశ్చితార్థవేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన కడపఅర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్గొన్నారు

# శివరాత్రికై పీలేరు డిపో నుండి 45 ప్రత్యేక బస్సులు : డిఎం నిర్మల

**పీలేరు మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పీలేరు డిపో నుండి 45 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ నిర్మల సోమవారం తెలిపారు. పీలేరు నుండి తలకోనకు 25 ప్రత్యేక బస్సులు కె.వి పల్లి మండలం బసన్న గారి పల్లి నుండి తలకోనకు మూడు బస్సులు భాకరాపేట నుండి తలకోనకు నాలుగు బస్సులు పీలేరు నుండి జరికోనకు పది బస్సులు ఎరవారిపాలెం మండలం బోడెవాండ్లపల్లి నుండి తలకోనకు మూడు బస్సులను మంగళవారం నుండి బుధవారం సాయంత్రం వరకు నడుపుతున్నట్లు నిర్మల తెలిపారు.

# గుండెపోటుతో తెలుగుదేశం కార్యకర్త మృతి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండల పరిసర ప్రాంతమైన కట్టు కొత్తపల్లిలో సోమవారం ఉదయం విడగొట్టు రెడ్డప్ప 65 గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు సోమవారం ఉదయం ఎదురు నొప్పిగా ఉన్నట్లు ఆయనచెప్పడంతోఆయనకుమారులు భాస్కర్ తదితరులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళుక అక్కడికి తేరే లోపు మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారణచేసికుటుంబ సభ్యులకి తెలిపి నట్టు వారు తెలిపారు ఈయనకు నలు గురు సంతానం ఉన్నట్లు వారు తెలిపారు భార్య భర్త మృతి చెందడంతో ఆమె బాధపడుతున్నతీరును గ్రామస్తులుచూసికన్నీళ్లుకార్చడంజరిగినట్లు గ్రామస్తులు తెలిపారు ప్రభుత్వం వారు ఆయనకు పార్టీ సభ్యత్వం ఉన్నందువల్ల సహాయ సహకా రాలు అందించాలని ఆమె పార్టీ నాయకులను వేడుకోవడం జరిగింది.

# డాక్టర్ ఎస్.కె.బాషాకి హజ్రత్ షాహిమీర్ ఔలియా అవార్డు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆస్థానే షహమీరియా పీఠాధిపతి సయ్యద్ షా మహమ్మద్ హుసేని బాషా షహమీరి కడప చేతుల మీదుగా ఉత్తమ ఉర్దూకవిగా మదనపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ ఎస్.కే.బాషా (మాహిర్ జమాలి)కి నిన్న జరిగిన కవి సమ్మేళనంలో ఈ అవార్డును అందజేశారు. జీవితకాలంలో తను ఉర్దూ భాషాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు.ఇప్పటికే ఎన్నో అవార్డులను అందు కున్న తనకు ఇది మరో గొప్ప గౌరవంగాను మరియు మరింత బాధ్యతను పెంచిందని ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కే.బాషా చెప్పారు. ఏదేమై నప్పటికీ మదనపల్లికి చెందిన ఒక వ్యక్తి రాష్ట్రస్థాయి అవార్డులు అందు కోవడం పట్టణవాసులకు గర్వకారణం.ఈ సందర్భంగా ఆయనకు పట్ట ణంలోని పలువురు కవులు,ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్లాస్టిక్ కవర్లను నిషేధిద్దాం.. పర్యావరాన్ని కాపాడేందుకు సహకరించండి..!

### హెూటల్ యజమానులకు మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పిలుపు.





బద్వేల్, మేజర్న్యూస్ :బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని హెూటల్ నిర్వహిస్తున్న యజమానులకు ప్లాస్టిక్ కవర్లను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. మద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శానిటేషన్ తనిఖీలో భాగంగా ప్రజారోగ్య సిబ్బందితో కలిసి హెూటల్ నిర్వహిస్తున్న షాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెూటల్ కి వచ్చే వినియోగదారులకు ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు పార్సల్ కట్టరాదని ఆయన షాప్ యజమానులను కోరగా. మీ ఆదేశాల ప్రకారం యల్లయ్య హెూటల్, రాధాకృష్ణ హెూటల్లు తనఖీ చేయగా ఆ హెూటళ్ళ నందు విస్తరాకులు మరియు అరటాకులు వాడుతున్న దృశ్యం కనబడడంతో ఆయన హెూటల్ యజమానులను అభినందించారు. గతంలో ప్లాస్టిక్ కవర్ లు వాడే వారమని మీ ఆదేశానుసారము ప్రకారం ఆకులు వాడుతున్నామని కమిషనర్కు ప్లాస్టిక్ కవర్ల కంటేఅరటాకులే తక్కువ ధరలో వస్తున్నాయని తెలియక ప్లాస్టిక్ కవర్ వాడేవాళ్ళమని హెూటల్ యజమానులు కమీషనర్ కు తెలిపారు. షాప్ యజమానులు అరటాకులు నంద్యాల నుండి ట్రాన్స్ పోర్టు ద్వారా తెప్పించుకుంటూన్నామన్నా రు కమీషనర్ మాట్లాడుతూ అదే విధంగా అన్నీ హెూటళ్ళ నందు కూడా ప్లాస్టిక్ వాడకుండా ఈ విధానాన్ని అనుసరించాలని కోరారు.ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానుఅన్ని తెలిపారు.అదేవిధంగా ప్లేట్ల నందు మరియు పార్సిల్ చేయడానికి వంటి వాటికి ప్లాస్టిక్ కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో వాడరాదు.కవర్స్ బదులు అందరూ తప్పకుండా విస్తరాకులు గానీ ,అరటి ఆకులు గాని వాడాలిఅని యజమానులకు ఆదేశించారు.శానిటేషన్ సెక్రెటరీ లు మధ్యాహ్నం మరియు రాత్రి పూట తమ పరిదిలోని హెూటళ్ళు తరచుగా తనఖీలు చేస్తూ ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా హెూటళ్లలో ప్లాస్టిక్ వాడితే దగ్గర లోనీ సచివాలయం నందు కానీ తమ కార్యాలయము నందు పిర్యాదు చేయవచ్చుఅని ఆయన తెలిపారు.

# ప్రజల సమస్యలగురుంచి అసెంబ్లీలో గళం వినిపిస్తాడనుకుంటే సంతకం చేసి రావడం సిగ్గుచేటు

### పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో సినిమా చూపిస్తాం

### కుప్పం ,మంగళగిరి, పిఠాపురం, ఎమ్మెల్యేలను జగన్ రాజీనామా చేయడం అనడం విడ్డూరం

### ప్రజా సమస్యలు పట్టని జగన్.. పదవి భయంతో అసెంబ్లీకి – మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి



పులివెందుల మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి భయంతో అసెంబ్లీకి అలా వెళ్లి ఇలా వచ్చాడని అంతేతప్ప అసెంబ్లీలో ప్రజల సమస్యల గళం వినిపించాలి అనేది ఏమాత్రం లేదని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ప్యాలెస్ లోకి పోయి వచ్చినట్లు ఉందని అసెంబ్లీకి పోయినట్లు లేదన్నారు. ప్రజల సమస్యలగురుంచి అసెంబ్లీలో గళం వినిపిస్తాడనుకుంటే సంతకం చేసి రావడం సిగ్గుచేటన్నారు. గత 15 రోజుల క్రితం ఆర్టికల్ ప్రకారం అసెంబ్లీకి రాని శాసనసభ్యుల సభ్యత్వాలను రద్దు పరచవచ్చు అని రఘురామకృష్ణం రాజు చెప్పిన మాటలకు భయపడి సంతకం చేయటానికి అసెంబ్లీకి వచ్చాడే తప్ప మరొకటి లేదన్నారు. వాజ్పేయి, జైపాల్ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య ఒక సీటు ఉండి పార్లమెంటులో మాట్లాడలేదా? , సిపిఎం నోముల నరసింహులు అసెంబ్లీలో కూడా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. పులివెందులను భ్రష్టు పట్టించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగన్ పులివెందుల పర్యటనకు వస్తే బిల్లులు రావాల్సిన కాంట్రాక్టర్లు మాత్రమే వస్తున్నారని, కార్యకర్తలు, జగన్ కోసం రావడం లేదన్నారు. వైయస్ కుటుంబం కోసం కష్టపడిన కార్యకర్తలకు కనీసం బిల్లులు కూడా చెల్లించకపోవడం దారుణం అన్నారు. జగన్ నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు వీధిన పడ్డారని ఆయన అన్నారు.అలాగే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేల కోట్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని గొప్పగా చెప్పుకుంటున్నారని, పులివెందులలో అభివృద్ధి జరిగి ఉంటే గత ఎలక్షన్లలో పోల్చుకుంటే ఈ ఎలక్షన్లలో 30 వేల మెజార్టీ ఎందుకు తగ్గింది అని? ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి నిజంగా మతి భ్రమించిందని మంగళగిరి, పిఠాపురం,కుప్పం, పులివెందులతోపాటు రాజీనామాలు చేయమని చెప్పడం చూస్తే నిజంగా మతిభ్రమించిందని చెప్పవచ్చు అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబులు ఎన్నికలలో గెలిచి అసెంబ్లీకి వెళ్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి జగన్ లాగా పోకపోతే రాజీనామా చేస్తారన్నారు. ముఖ్యంగా అవినాష్ రెడ్డి షర్మిల, సునీతల ఫోటోలను పెట్టుకోవాలని వారు లేకపోతే అవినాష్ రెడ్డి ఓడిపోయే వారన్నారు. జగన్ అసెంబ్లీకి పోతే సినిమా చూపిస్తాడు అని అవినాష్ రెడ్డి పేర్కొనడం ఆస్యాస్పదంగా ఉందన్నారు ఇంతవరకు ఎన్నో సినిమాలు చూశారని,రాబోయే పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల స్థానాలు గెలిచి తాము సినిమా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, రామ మునిరెడ్డి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యవంతంగా, సంతోషంగా ఉండాలంటే, భజన, కోలాటాలు, ఎంతో అవసరం

కలసపాడు . మేజర్ న్యూస్ కలసపాడు మండలం గ్రామీణ ప్రాంత ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఆరోగ్యవంతంగా ఉండాలంటే, వ్యాయామం, మరియు సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా భజన ,కోలాటాలు ఎంతో అవసరం అని, సెయింట్ ఆంటోనీస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు, మరియు లలిత కళాభిరామ పించం అవార్డు గ్రహీత ఎం. ప్రసాద్ రావు తెలిపారు. ఆదివారం లింగమయ్య కొండ స్వామి వద్ద జరిగిన, ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవంలో భాగంగా, కార్యక్రమానికి విచ్చేసిన మహిళలతో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో అడుగంటిపోతున్న జానపద కోలాటంలు , చెక్కభజనలు, శాస్త్రీయ పద్ధతిలో ముందుకు తీసుకుని వచ్చే విధానంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాగే రానున్న శివరాత్రి మహెూత్సవలు ప్రతి గ్రామంలో ఘనంగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి పల్లె, మురళీకృష్ణ భజన బృందం, కళాకారులు, మహిళలు ,పాల్గొన్నారు.




## వాహన తనిఖీలు నిర్వహించిన సిఐ



ఖాజిపేట, మేజర్న్యూస్: ఖాజీపేట సిఐ మోహన్ సోమవారం ఖాజీపేట కమలాపురం రోడ్డులో సుంకేసుల గ్రామం వద్ద వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులు లేని వాహనాలకు , డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాడని వాహన చోదకులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. రోడ్లు అనేవి వాహనాలు వేగంగా సాగిపోయే ప్రదేశం అని అలాంటి రోడ్లపై మనము అడ్డదిడ్డంగా అజాగ్రత్తగా వాహనాలను అడిగితే మనకే కాదు ఎదుటి వారికి సైతం ప్రమాదకరంగా ఉంటుందని ఒక్కోసారి మన ప్రాణాలే కాక ఎదుటివారి ప్రాణాలకు సైతం ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. కనుక ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వివేచనతో వాహనాలను వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా ఆటోలలో వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలను ఎక్కువ సంఖ్యలో తీసుకెళ్తున్నారని అది అత్యంత ప్రమాదకరమని, ఒక చిన్న సంఘటన జరిగినా ప్రమాదాల బారిన పడేవారు ఎక్కువగా ఉంటారని నష్టం ఎక్కువగా ఉంటుంది కనుక పరిమితమైన లోడుతో ఆటోలు ప్రయాణించాలని సూచించారు. వాహనదారులు తమ వాహనంతో పాటు వాహన రిజిస్ట్రేషన్, వాహన భీమా, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, తదితర రికార్డులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని , హెల్మెట్ వాడకం తప్పనిసరి అని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో వాహనాలను నడపడం, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ లాంటివి చేయకూడదని అట్లు చేసినచో జరిమానుతోపాటు శిక్ష సైతం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో మహాశివరాత్రి కళ్యాణ మహెూత్సవాలు

### ఉత్సవ ఏర్పాట్లు సర్వం సిద్ధం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి



బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్ : భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠములో మహాశివరాత్రి కళ్యాణ మహెూత్సవాలు నేటి నుంచి మార్చి 2వ తేదీ వరకు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నట్లు దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ సందర్భముగా ఫిట్ పర్సన్ మాట్లాడుతూ బ్రహ్మంగారి దేవస్థానంలో మహా శివరాత్రి కళ్యాణ మహెూత్సవాల సందర్భముగా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చలువ పందిళ్ళు, ప్రత్యేక క్యూ లైన్లు, మంచినీటి వసతి, అన్నదాన కార్యక్రమం స్వామి వారికి ప్రత్యేక అలకరణలు ఏర్పాటు ఉత్సవ ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈ మహా శివరాత్రి కళ్యాణ మహెూత్సవాలలో హరికథ కాలక్షేపాలు, భజనలు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ముఖ్యముగా బుధవారము ద్వితీయాహ్నికము, (మహా శివరాత్రి పర్వదినం) శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి వార్షిక కళ్యాణ మహెూత్సవం జరుగునని కాబట్టి భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు .

## రేపు వీరబ్రహ్మేంద్ర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ



బ్రహ్మంగారిమఠం మేజర్న్యూస్ : మహా శివరాత్రి సందర్భముగా బ్రహ్మంగారి దేవస్థానంలో జరుగు మహా శివరాత్రి కళ్యాణ మహెూత్సవంలో భాగంగా బ్రహ్మంగారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న కందిమల్లాయపల్లె పుర సంస్థాన ప్రజలు. కందిమల్లాయపల్లె పురసంస్థాన ప్రజల ఆధ్వర్యములో 26/02/2025 బుధవారము సాయంత్రం 4.30 ని. బ్రహ్మంగారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుంది.కాబట్టి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని మనవి. ఈ కార్యక్రమం కందిమల్లాయపల్లె పాతూరు లోని రామాలయం (రచ్చ బండ)దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి మొదలు పెట్టిన బాజా బజంత్రీలు తో,కోలాటం భజనలతో పురవీదుల గుండా బయలుదేరి స్వామి వారికి సమర్పిస్తారు.2022 వ సంవత్సరంలో ఈ పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమం మొదలు పెట్టి వరుసగా 4 వ సంవత్సరం కూడా పట్టువస్త్రాలు సమర్పణ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా,శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వాముల వారు విచ్చేయుచున్నారు.కావున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మనవి.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ కడపజిల్లా బిజెపి అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎ.పి మార్క్ ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాన్ని ఎపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ కడపజిల్లా బిజెపి అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి,పులివెందుల టీడీపీ సీనియర్ నేత మారెడ్డి జయ భరత్ రెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక పులివెందుల కొత్త బస్టాండ్ సమీపంలోని మార్కెట్ యార్డ్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎ.పి మార్క్ ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ నందు ప్రారంభించిన కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడి టీచర్స్ జరుగుతున్నా జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్, సర్వ శిక్ష అభినయ్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నిత్యానంద రాజుసందర్శించారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ అంగన్వాడి ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు మూల స్తంభాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలు తప్పకుండా పాఠశాల స్థాయిలో ఆచరించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సత్యానంద రాజు మాట్లాడుతూ మూడు నుండి ఐదేళ్ల గ్రూప్ పిల్లల్లో హెూలిస్టిక్ డెవలప్మెంట్ సాధించే క్రమంలో స్వేచ్ఛ యుత వాతావరణం కల్పించాలని , పిల్లల అభిప్రాయాలకు విలువ నివ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిలో శివప్రసాద్, రామాంజనేయ రెడ్డి, కెఆర్పి చంద్రబాబు రెడ్డి, డిఆర్పీలు, సిఆర్పిలు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు తనిఖీ చేసిన డిఎల్పిఓ తిమ్మక్క



యర్రగుంట్ల మేజర్ న్యూస్: మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం జమ్మలమడుగు డిఎల్పిఓ తిమ్మక్క రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కి సిబ్బందికి పారిశుధ్యం పై సూచనలు చేయడమే కాకుండా ఇంటి పన్నులు లైసెన్స్ ఫీజు వసూలు గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. మార్చి 15వ తేదీ నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయటానికి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలోసర్పంచ్ పెద్ద నరసింహులు, ఈవోపిఆర్‌డి రంతుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి జాఫర్, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

# పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

## సిపిఐ డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానం ప్రకారం బద్వేల్ నియోజకవర్గంలోని తిరుపతి రెడ్డి కాలనీ భగత్ సింగ్ కాలనీ, పిపి కుంట, భాకరాపేట, సి కొత్తపల్లె కాలనీలలో ఉన్న ప్రతి పేదవాడికి రెండు సెంట్లు ఇంటి పట్టా ఇవ్వాలని పోరుమామిళ్ల మండల సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో బద్వేల్ నియోజకవర్గంలో ఏడు మండలాలలో 30 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జా చేసి, జామాయిలు, బొప్పాయి, సపోటా, మామిడి వంటి పండ్లతోటలు వేసుకొని రికార్డులను తారుమారు చేసి గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో ఉన్న వారికి అమ్ముకొని లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న భూ బకాసురులను రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. కేవలం రెండు సెంట్లు ఇంటి జాగా కోసం ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, కటికచీకట్లో నివాసముంటున్న పేదలకు ఇంటి పట్టాలి ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే 11 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న తిరుపతి రెడ్డి కాలనీ వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, గత నెలలో సచివాలయాల్లో ఇచ్చిన అప్లికేషన్లను ఎంక్వయిరీ చేసి అర్హుల జాబితా ప్రకటించాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి, రిలే దీక్షలు చేపడతామని వారు అధికారులను హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు చెన్నయ్య,, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య,, ఓబులేసు, శ్రీనివాసులు జ్యోతి, నాయబ్, హసన్ వల్లి, సాహిదా, విశ్వాసమా, గురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి

## మండల తాసిల్దార్ శివరాం రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మండల తాసిల్దార్ శివరాంరెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక తన కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ అగ్రికల్చర్ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధార్ లాగే భూమి ఉన్న ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది రెవిన్ ని అగ్రికల్చర్ సిబ్బంది సమనయముతో పనిచేసే రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మండలంలోని ప్రతి రైతుకు ఈ విశిష్ట సంఖ్య అందేలా రైతు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ఇంకపై రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందాలన్నా ఈ సంఖ్యను ప్రామాణికముగా తీసుకునే అవకాశం ఉందన్నారు. అగ్రికల్చర్ ఏవో సరస్వతి మాట్లాడుతూ ముందుగా పీఎం కిసాన్ పడే రైతుల వివరాలను యాప్ నందు నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకు దాదాపు 50% పైగా మాత్రమే నమోదు చేశారని, రెండు రోజుల్లో నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఏఎస్ఓ దిల్షాద్ బేగం మాట్లాడుతూ పి 4 సర్వేను తక్షణం పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సిబ్బందితోపాటు అగ్రికల్చర్ సిబ్బంది కూడా తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లి పీపోరు సర్వేను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ,అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షునిగా చాగలేటి భాస్కర్



పులివెందుల, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల విభాగం అధ్యక్షునిగా చాగలేటిభాస్కర్ నియమితులయ్యారు.ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వైయస్ అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, వైఎస్ మదన్ మోహన్ రెడ్డి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి, వేములమండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, వికలాంగుల సమస్యల పరిష్కారంకోసం రాజీలేనిపోరు కొనసాగిస్తానని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తామని తెలిపారు. దళిత వికలాంగుడైన, సమర్ధుడైన కార్యకర్త చాగలేటి భాస్కర్ సేవలను గుర్తించి పార్టీపదవి ఇచ్చిన సందర్భంగా వికలాంగుల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.


# నేటి నుంచి శ్రీ ఈశ్వరి దేవి మఠంలో మహాశివరాత్రి కళ్యాణ మహెూత్సవాలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: కాలజ్ఞాన విరచితులైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి దివ్య అనుగ్రహంతో వారి కుమారులైన శ్రీ గోవింద స్వాములవారు ధర్మపత్ని శ్రీమాతా గిరిమాంబ దంపతుల ప్రథమ పుత్రికగ జన్మించిన పరమేశ్వరి స్వరూపిణి త్రికాలజ్ఞాని శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరి మహాదేవి సజీవ సమాధి నిష్ఠ వహించిన శ్రీ ఈశ్వరి దేవి మఠం లో నేటి నుంచి మహాశివరాత్రి మహెూత్సవాలు శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివ కుమార స్వాములవారు ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభం అవుతాయని శ్రీ ఈశ్వరి దేవి మఠం కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాలు నేటి నుంచి 28వ తేదీ వరకు జరుగుతున్నట్లు తెలిపారు. ముఖ్యముగా 26న శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవాలు జరుగును. కళ్యాణ ఉభయ దాతలు క్రీ ,శే సుంకు కృష్ణయ్య శ్రేష్టి వారి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని శంకరమ్మ వీరి కుమారులు సుంకు సురేష్ బాబు ధర్మపత్ని వరలక్ష్మి వీరి కుమారులు నాగ జశ్వంత్, శశాంక్ పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు వారు తెలిపారు. వచ్చిన ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలపై పోరాడుతున్న వైయస్సార్ సీపీకి ప్రతిపక్ష హెూదా, గౌరవం ఇవ్వకుండా ఏకపక్షంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి గారు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గారు మాట్లాడుతూ.. "సభలో ఉన్నవి రెండే పక్షాలు. ఒకటి అధికారంలో ఉన్న కూటమి పార్టీలు, మరొకటి ప్రతిపక్షంగా నిలుస్తున్న వైయస్ఆర్ సీపీ. కాబట్టే మమ్మల్ని ప్రతిపక్షంగా గుర్తించాలని కోరడం .దానితో పాటు మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందులు, వారి కష్టాలను గురించి ప్రశ్నించాం. వైయస్ జగన్ గుంటూరు మిర్చియార్డు వెళ్ళిన తరువాతే ఈ ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించడం మొదలు పెట్టారు. అయినా నేటికీ మిర్చి కొనుగోళ్ళు చేయడం లేదు. మరోవైపు కేంద్రం స్పందించాలని, కొనుగోలు చేయాలని మాత్రమే అంటున్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎందుకు మిర్చి కొనుగోళ్లు చేయడం లేదు? ఇటువంటి అంశాలపై మాట్లాడాలంటే ప్రతిపక్ష హెూదా కావాలి, అప్పుడే మాకు సమయం వస్తుంది. మిర్చి రైతులను కలిసిన మా నాయకుడి పై కేసులు పెట్టారు. కానీ మ్యూజికల్ నైట్ కోసం హంగూ ఆర్భాటంగా వెళ్ళిన వారిపై మాత్రం ఎటువంటి కేసులు లేవు. ఇటువంటి నిరంకుశ వి ధానాలను ప్రశ్నించాలంటే ప్రతిపక్షంగా మాకు సరైన సమయం ఇవ్వాలి. ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అంటూ హామీలు ఇచ్చారు. నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్ర జలను మోసం చేస్తున్నారు. కొత్తగా పెట్టే బడ్జెట్ లోనూ మళ్ళీ కేటాయింపులు లేకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై ప్రభు త్వంను నిలదీస్తామని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గారు అన్నారు

# పప్పు సెనగ పంటను పరిశీలించిన అధికారులు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : కమలాపురం వ్యవసాయ సబ్ డివిజన్ల లోని కమలాపురం వల్లూరు, యర్రగుంట్ల, వివన్ పల్లి మండలాలలో ఐఎన్‌డి – జిఏపి పద్ధతిలో పప్పు సెనగ పంటను సోమవారం సేంద్రియ సోమవారం సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణ రాష్ట్ర అధికారి ఆర్ వెంకట సునీల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతులు పాటించాలన్నారు. సేంద్రియ పద్ధతిలో పండించిన శనగకు మార్కెట్ ధర కన్నా 20 శాతం అధిక ధర లభిస్తుందన్నారు. ఈ సందర్భంలో పప్పు శనగ పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించి సేంద్రియ ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, సరస్వతి, సాయి జ్యోతి, శ్యాంబాబు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# భక్తిని పెంచే శ్రీకృష్ణరథయాత్ర

### వెల్లాలకు చేరుకున్న ఇస్కాన్ భక్త బృందం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ప్రజల్లో భక్తి భావాన్ని పెంచి ఆధ్యాత్మికంగా ముందుకు సాగాలని ప్రొద్దుటూరు అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో సోమవారం సంచార పాదయాత్ర నిర్వహించారు పొద్దుటూరు పట్టణం నుంచి ప్రారంభమైన సంచార పాదయాత్రలో భాగంగా శ్రీకృష్ణ బలరామదేవుల విగ్రహాలను రథంలో ఏర్పాటు చేశారు ఆరదాన్ని లాగేందుకు గుజరాత్‌కు చెందిన ప్రత్యేక వృషభ రాజములతోఈ యాత్ర ప్రారంభమైంది. గోపవరం, మండల కేంద్రమైన రాజుపాళెం మీదుగా, వెంగళాయపల్లె, పగడాల పుణ్యక్షేత్రమైన వెల్లాలకు చేరుకుంది. ఇక్కడ కొలువై ఉన్న శ్రీ సంజీవరాయ స్వామి ఆలయం వద్ద నుండి నగర సంకీర్తన గా గోపాయ పల్లె గ్రామానికి బయలుదేరారు ఈ సంచార పాదయాత్రలో ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ భక్త బృందం సభ్యులు గీతాలపన చేస్తూ భజన సంకీర్తనల మధ్య రథ యాత్ర సాగింది ప్రజలు శ్రీకృష్ణ బలరాదేవులను దర్శించుకున్నారు రాత్రివెల్లాలలో బస అనంతరం మంగళవారం అర్కటవేముల గ్రామంలో సంచార పాదయాత్రను నిర్వహించనున్నారు ఏప్రిల్ నెలలో శ్రీరామనవమి పురస్కరించుకొని నంద్యాల జిల్లా లోని పుణ్యక్షేత్రమైన అహోబిలం మీదుగా తిరుపతిలో వరకు సంచార పాదయాత్ర ఉంటుందని భక్త బృందం సభ్యులు తెలిపారు.

## వీసీ ప్రకాష్ బాబు నీ మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య



కడప, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పెండ్లిమర్రి మండలం యోగివేమన యూనివర్సిటీ నూతన వీసీ ప్రకాష్ బాబుని ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి. విజయ, మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి మొక్కను బహుకరించి ఘనంగా సత్కరించారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా వచ్చిన ప్రకాష్ బాబు మరెన్నో పెద్ద పదవులు అలంకరించాలని అలాగే యూనివర్సిటీ మంచిగా తీర్చిదిద్దాలని కోరుకోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చీమలపెంట రాజన్న, జిల్లా అధ్యక్షుడు జి. ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# జగన్ ప్రతిపక్ష హోదా అడగడం అజ్ఞానం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్‌డి విజయ జ్యోతి



కడప, మేజర్‌న్యూస్ : వైకాపా పార్టీకి ప్రతిపక్ష పార్టీ హోదా, జగన్‌కు ప్రతిపక్ష నాయకునీ హోదా ఇవ్వాలని వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ ప్రసంగం సందర్భంగా నినాదాలు చేయడం, వాక్ అవుట్ చేయడం అవివేకం, మూర్ఖత్వం, పిల్ల చేష్టలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి ఎద్దేవా చేశారు. సోమవారం కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం ఒక పార్టీకి ప్రతి పక్ష పార్టీ హోదా ఇవ్వాలంటే మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో 10 శాతం శాసన సభ్యులు ఆ పార్టీకి వుండాలన్నారు. ఆ ప్రకారంగా వైకాపా పార్టీకి 18 మంది ఎమ్మెల్యేలు వుండాలి. కానీ 11 మంది మాత్రమే వున్నారు. అందువల్ల వైకాపాకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్నారు. సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలసంఖ్య. 26 మూడు తక్కువ. అందువల్ల ప్రతి పక్ష హోదా ఇవ్వలేదు. 2019లో లోక్‌సభలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 54 మంది ఎంపీలు. వుండాలి కాంగ్రెస్‌కు 52 వుండేవారు. అందువల్ల కాంగ్రెస్‌కు ప్రతి పక్ష హోదా ఇవ్వలేదనారు. ఇది తెలిసి కూడా వైకాపా నాయకులు పదేపదే ప్రతిపక్ష హోదా అడగడం సమంజసంకాదని విజయజ్యోతి అన్నారు.

# పంచాయతీలో ఎలాంటి అవినీతి జరగలేదు



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లె గ్రామ పంచాయతీలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో అవినీతికి తాను పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయాని వాటిలో నిజం లేదన్నారు. అధికారులు గ్రామ పంచాయతీపై విచారణ చేసిన విషయం మాత్రం వాస్తవమేనని కాని అవినీతి జరగలేదు అన్నారు. పంచాయతీలో నా కంటే ముందు పని చేసిన అధికారులు కాని తాను కాని అవినీతికి పాల్పడలేదని తెలిపారు. పాలన పరంగ కొన్ని కొన్ని చిన్న చిన్న తప్పులు జరిగిన విషయం వాస్తవం అన్నారు. అంతేగాని ఆర్థిక పరంగా ఎటువంటి నిధులు దుర్వినియోగం జరగలేదని చెప్పారు. ఉద్దేశ పూర్వకంగా గ్రామ పంచాయతీ పేరును చెడగొట్టాడానికే అవినీతి జరిగినట్లు వచ్చిందన్నారు. ఆర్థిక పరంగా గ్రామ పంచాయతీకి ఎటువంటి నష్టం జరగలేదని చెప్పారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులకు చెక్కులు రూపంలో ఇవ్వకుండా నగదు రూపంలో ఇవ్వడం వలన అవినీతి జరిగినట్లు అరోపణలు వస్తున్నట్లు తెలిపారు. జీతాలు కూడ ప్రతి నెల ఉద్యోగులకు ఇస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా అవినీతి జరిగి ఉంటే ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడ ఉండదని చెప్పారు.

## గండి ఆదాయానికి గండి కొడుతున్న ఆలయ ఉద్యుగులు టెండర్‌దారులతో సెటిల్మెంట్లు

### మరోసారి వాయిదా పడ్డ తలనీలాల టెండర్



చక్రాయపేట మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం గండి దేవస్థానంలో సోమవారం కొబ్బరిచిప్పలు,తలనీలాలకు సంబంధించి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య ఆద్వర్యం లో టెండర్లు నిర్వహించారు.ముందుగా కొబ్బరి చిప్పలు దక్కించుకునే హక్కు వేంపల్లి కి చెందిన కటిక నాగరాజు 10 లక్షల 50 వేలకు దక్కించుకోగా తలనీలాలు కు సంబంధించి దేవస్థానం నిర్ణయించిన హెచ్చుపాట గా 65 లక్షలతో ప్రారంభం అయింది.వేలంపాట జరుగుతూ ఉండగానే అక్కడకి వచ్చిన టెండర్ దారుల తో ఓ ఉద్యోగి బేరాలు ఆడడం సిండికేట్ చేసేదానికి ఆయన పంచాయితీ చేసారు.చివరగా 50 లక్షల కు ఐతే తలనీలాలు టెండరు దక్కించుకునేదానికి ఆయన తరుపున వారు సిద్ధంగా ఉన్నారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య కు చెప్పగా ఆయన ఆ ఉద్యోగిని మందలించారు.ఇప్పటికీ రెండు సార్లు తలనీలాలకు టెండర్లు నిర్వహించగా వాయిదాలు పడుతూ వస్తుంది. మరోసారి వేలం పాటను రేపు నెల 6 వ తేదీన నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ కావాలి కృష్ణ తేజ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ వెంకట సుబ్బయ్య,ఎస్సై కృష్ణయ్య,కేసరి స్వామి,రాజా స్వామి,ఆలయ సిబ్బంది షరీఫ్, రవి ,పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ నవగ్రహ శికర ప్రతిష్ట మహోత్సవం



కడప, మేజర్‌న్యూస్ : కడప నగరం బాలాజీ నగర్ రజాక్ కాలనీలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ నవగ్రహ శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించామని ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్ర నాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రజక కాలనీలో భక్తిశ్రద్ధలతో సీతారామ లక్ష్మణ ఆంజనేయ నవగ్రహ ప్రతిష్ట ఆలయం నిర్మించుకోవడం చాలా ఆనందదాయకం అన్నారు వారికి దేవుడు అన్ని విధాల కృపా కటాక్షం కలగాలని కోరారు. దేవస్థానం నిర్వాహకులు మాట్లాడుతూ 22వ తేదీ నుండి మంగళ వాయిద్యాలతో వేదమంత్రాల పటమనేచే ఆచార్య పూర్వకంగా యాగశాల ప్రవేశం గణపతి పూజ పుణ్యావాచనం పంచగవ్య ప్రహసనం విగ్రహ యజమానియం రక్షబంధనం విగ్రహమూర్తులకు అభిషేకం చేయించారు. 23వ తేదీన పాతకాల పూజ యంత్రభిషేకం మహాస్నాపనం జపాలు గణపతి పూజ నిర్వహించారు 24తేదీన హోమం పూర్ణాహుతి కుసుమాండబలి తీర్థ ప్రసాద వినియోగం మహాదా ఆశీర్వచనం తదుపరి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి ఊరేగింపు భక్తులందరూ పాల్గొని తీ తీర్థప్రసాదాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెల్లాలా హేమలత ఆర్టిఐ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వెల్లాల రామకృష్ణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జె జె రెడ్డి, రెడ్డి ప్రసాద్, ఐస్ క్రీమ్ రవి, నగరంలోని కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అందరిని ఘనంగా సన్మానించారు.

# ప్లాస్టిక్ నిషేధం మనందరి బాధ్యత

### చైర్ పర్సస్, మార్పురి మేరీ




కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం పట్టణ పరిధి నందుప్లాస్టిక్ నివారించడం మనందరి బాధ్యత అని – మున్సిపల్ చైర్ పర్సన్ మార్పురి మేరీ తెలియజేశారు. మున్సిపల్ కార్యాలయంలో వ్యాపార సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ప్లాస్టిక్ నిషేధంనకు వ్యాపార ప్రతినిధులు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్లాస్టిక్ పేపర్లు,కప్పులు గ్లాసులు, ప్లేట్లు వల్ల కాలుష్యం పెరిగిపోయి మన భావితరాలకు భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలి అందించడం వీలు కాదని, కావున 2025 మార్చి 1వ తేదీ నుండి నగర పంచాయతీ వారు అమలు చేయనున్న సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంనకు వ్యాపార సంస్థల ప్రతినిధులు మరియు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆమె తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ వ్యాపార సంస్థల ప్రతినిధులు ప్రత్యామ్నాయంగా లభించు జ్యూట్ బ్యాగులు, పేపర్ బ్యాగులు కప్పులు, ప్లేట్లు మాత్రమే వాడాలని ఒకవేళ అవి అందుబాటులో లేని యెడల కడప నుండి ప్రతినిధులను పిలిపించామని వారిని సంప్రదించిన యెడల వారు సరఫరా చేస్తారని ఆయన తెలియజేశారు. 2025 మార్చి 1వ తేదీ నుండి ఖచ్చితంగా నగర పంచాయతీ నందు ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని ఆయన తెలియజేశారు . ఈ సమావేశంలో మెప్మా టిఎంసి నాగేంద్ర,శ్యానిటరీ ఇన్స్పెక్టర్ వై.బాల నరసింహులు, మెప్మా సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలతలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వం

## మహాశివరాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి – పొలతల ఈవో కృష్ణానాయక్





కడపసిటీ, మేజర్‌న్యూస్. రాయలసీమ జిల్లాలలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన క్షేత్రం పొలతల.కడప జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో పొలతల క్షేత్రం ముఖ్యమైనది. కార్తీక మాసం మాఘమాసంలో నిత్యం భక్తులతో కిటకిటలాడుతుంటుంది. మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుంచి మూడురోజుల పాటు పార్వతి సమేత మల్లికార్జునస్వామిని భక్తులు విశేషంగా దర్శించుకుంటారు. భక్తుల శివ నామస్మరణతో పొలతల క్షేత్రం మార్మోగనుంది. పెండ్లిమర్రి మండల పరిధిలోని గంగనపల్లె పంచాయతీ శేషాచల పర్వత శ్రేణుల్లోని పాలకొండల్లో మల్లికార్జునస్వామి కొలువైఉన్నాడు. స్వామివారు భక్తుల కోరికలు తీరుస్తూ కొంగుబంగారంలా విరాజిల్లుతున్నాడు. ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర నలుమూల నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి, అమ్మవార్లతో పాటు అక్కదేవతలు, బండెన్నస్వామిని దర్శించుకుంటారు. పొలతల క్షేత్రం ప్రత్యేకత ఏమిటంటే ఎక్కడా లేని విధంగా పార్వతీ సమేత మల్లికార్జునుడితో పాటు అక్కదేవతలు, బండెన్న, వినాయక, సుబ్రమణ్యస్వాములు ఇక్కడ పూజలందుకుంటారు. పొలతలకు చేరే మార్గం. పొలతల ఆలయానికి వెళ్లేందుకు ప్రతి సోమవారం కడప ఆర్టీసీ బస్టాండు నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతారు. కడప నుంచి రాయచోటి రోడ్డులోని మూలవంక మీదుగా రోడ్డు మార్గన 22 కిలో మీటర్ల దూరం ప్రయాణించి పొలతల చేరుకోవచ్చు. పులివెందుల వైపు నుంచి వచ్చేవారు కడప–పులివెందుల రోడ్డులోని వెల్లటూరు గ్రామం వద్ద ఆర్చీ వద్ద నుంచి తిప్పిరెడ్డిపల్లె మీదుగా ఈ క్షేత్రం చేరుకోవచ్చు. గతంలో రోడ్డు సరిగా ఉండేది కాదు ఇప్పుడు తారు రోడ్డు వేశారు మధ్యలో కొంత వరకు ఘాట్ రోడ్డు ఉంది లారీలు బస్సులు ఆటోలు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కడప, పులివెందుల, రాయచోటి, ప్రొద్దుటూరు, కదిరి ప్రాంతాల నుంచి దాదాపు 300 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ వారు నడుపుతారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసు రెవెన్యూ వైద్యుల సహాయ సహకారాలతో అన్ని ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేశామని పోలతల కృష్ణా నాయక్ తెలిపారు. ఈ సంవత్సరం శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘాట్ రోడ్డులో తారు రోడ్డుతో పూర్తి చేశామని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసుల సహకారం తీసుకున్నామని ఆయన తెలిపారు పోలతల్లో శాంతిభద్రతల తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. కోనేరు దగ్గర తోపులాట జరగకుండా భారీకేడ్‌లో ఏర్పాటు చేశామని భక్తులు తగు జాగ్రత్తలు తీసుకొని స్వామి వారి కృపకు ప్రార్థన కావాలని కోరారు ఆర్టీసీ వారు కడప జిల్లా వ్యాప్తంగా 300 బస్సులు పైగా పొలతల పుణ్యక్షేత్రానికి నడుపుతున్నామని ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు.



పొలతల ఈవో కృష్ణానాయక్

వైద్య ఆరోగ్య సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేశారన్నారు రాత్రి పొలతల మెరవని మల్లికార్జున కళ్యాణం తర్వాత మెరవాణి కార్యక్రమం ఆహ్లాదకరంగా ఉంటుందని భజన బృందాలు కోలాటం బృందాలు స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు పోలీసుల సహకారం బందోబస్తు డిఎస్పి సిఐ స్థాయి నుంచి పర్యవేక్షణ సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు అన్ని ఏర్పాట్లతో పోలీసు ముందస్తు చర్యలు తీసుకున్నారన్నారు. మధ్య నిషేధం పూర్తిగా అమలు చేస్తున్నామని బెల్టు షాపులు నిర్వహించే ప్ర సక్తే లేదని ఎవరైనా మా దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు ప్రోటోకాల్ అంటూ ఏమీలేదని అందరికీ క్యూలైన్లోనే భక్తులు రావాలని రాజకీయ సిఫారసుల లేఖలు ఏమాత్రం చెల్లవన్నారు ఈ సంవత్సరం కొలతల పుణ్యక్షేత్రానికి దాదాపు రెండు లక్షల పైగా భక్తులు వస్తారని అంచనా వేశామని వచ్చిన భక్తులందరికీ భోజన వసతి సౌకర్యాలు మంచినీటి వసతి మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు స్వ చ్ఛంద సేవ సంస్థలతో దాతల సహకారాలతో ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అక్కదేవతల దగ్గర కొంతమంది దళారులు దయ్యాలు భూ తాలు విడిపిస్తామని భారీగా డబ్బులు వసూలు చేస్తే మా దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# కార్యాలయ పరిసరాలలో కనిపించని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దినస్ కార్యక్రమం





చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దినస్ కార్యక్రమం ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ప్రజలకు పరిసరాల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఉంటే కొంతమంది చిట్వేలు అధికారులకు ఆ కార్యక్రమాన్ని నామమాత్రంగా నిర్వహిస్తున్నారురాష్ట్ర సచివాలయాన్ని తలపించే విధంగా అన్ని రకాల కార్యాలయాలు చిట్వేలి మండలంలో ఒకే చోట ఉండడం చాలా మంచి పరిణామమే అయినప్పటికీ ఆదర్శంగా ఉండవలసిన అధికారులు కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపకపోతే ఎంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దల ఆశయాలు ఆదేశాలు పాటిస్తున్నారు అర్థమవుతుంది మండల మెజిస్ట్రేట్ కార్యాలయం ప్రక్కన అపరిశుభ్రంగా ఉన్నప్పటికీ కార్యాలయ సిబ్బంది గానీ పంచాయతీ సిబ్బంది గాని పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది అలాగే గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించుటలో ముందంజలో ఉండే డిఆర్డిఏ వాళ్లు కూడా తమ కార్యాలయం ముందు బాగాన పూర్తిగా చెత్తాచెదారం ఉన్నప్పటికీ కూడా పట్టించుకోకపోవడం మంచి పరిణామం కాదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వేల రూపాయల ఖర్చుపెట్టి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే ఆ గుంతలను చెత్త కుండిలుగావాడడం అటు తాసిల్దార్ కార్యాలయ అధికారులకు ఇటు డి ఆర్ డి ఏ అధికారులకు అలవాటుగా మారిపోయింది ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోవడం నిజంగా ఆ కార్యాలయ అధికారులపై మండల స్థాయిలో తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి తక్షణమే మండల ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఇంకుడు గుంతలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు తమ కార్యాలయ పరిసరాలు ప్రాముఖ్యత ఇవ్వాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దిగువపల్లి గ్రామంలో

# పప్పూరు గంగిరెడ్డి హత్య



లింగాల మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం దిగువపల్లి గ్రామంలో కొప్పూరు గంగిరెడ్డి(73) అరటి ఫోటోలో గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా నరికి చంపారు. తన కుమారుడు యోగానంద రెడ్డి వివరాల మేరకు మా నాన్న కొప్పూరు గంగిరెడ్డి భాగవతం చదివేకి వెళ్తుంటాడు అంతేకానీ ఎవరితో గొడవపడుడు మా నాన్న అలాగే తన పొలం పక్కన ఉన్న కేతిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వారి తండ్రి గంగిరెడ్డి, వారికి మాకు పొలం తగాదాలు ఉన్నాయని వారి మీద మాకు అనుమానం ఉందని వారు ఎప్పుడూ మా తోటలలో ప్రతాపరెడ్డి తిరుగుతుంటారు. మా తోటలలో ఎందుకు తిరుగుతున్నావు అని అడుగుతే ఏదేదో తిక్క తిక్క సమాధానం చెప్తారు అంటున్నారు.పులివెందల రూరల్ సిఐ రమణ మాట్లాడుతూ పప్పూరు గంగిరెడ్డి హతమార్చిన వారిని ఎంతటి వారినైనా ఉపేక్షించమని తొందర్లోనే వారిని పట్టుకుంటామని సిఐ రమణ అన్నారు. ఎస్సై మధుసూదన్ రావు మాట్లాడుతూ పప్పులు గింగిరెడ్డి కుమారుడు యోగానంద రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం బాడీని పోస్టుమార్టం కోసం హాస్పిటల్‌కి తరలిస్తామని ఎస్ఐ మధుసూదన్ రావు అన్నారు.

# తెలుగు దేశం పార్టీలోనికి కొనసాగుతున్న చేరికలు

## మేడా విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 200 కుటుంబాలు చేరిక



నందలూరు, మేజర్‌న్యూస్: నందలూరు మండలం కోనాపురం గ్రామంలో ఉన్నటువంటి వైకాపా నాయకులు ఆనంద మరియు తిరుపాల్ వారి అనుచరులు వైకాపా పార్టీని వీడి నందలూరు మండల మాజీ ఎంపీపీ భువనబోయిన లక్ష్మీ నరసయ్య ఆధ్వరంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి సమక్షాన దాదాపు 200 కుటుంబాల వరకు తెదేపా పార్టీలోకి చేరారు.తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని మేడా విజయ శేఖర్ రెడ్డి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కోనాపురం గ్రామంలో 300 పైబడి ఓట్లు మైనస్ వచ్చిందని దానిని పూడ్చాలంటే వచ్చే ఎంపీటీసీ , సర్పంచు ల ఎన్నికలలో గెలవాలంటే మరియు సార్వతిక ఎన్నికలలో నారా లోకేష్ ను ముఖ్యమంత్రి చేయాలంటే అందరినీ కలుపుకొని వైకాపా పార్టీకి ఎలక్షన్లలో అభ్యర్థి లేని చేయడం జరుగుతుందని, కోనాపురం గ్రామంలో సర్పంచ్ చేసి గ్రామం అభివృద్ధి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని తెలిపారు. ఇలాగే కోనాపురం గ్రామమే కాకుండా నందలూరు మండలాన్ని ఒక తెలుగుదేశం పార్టీ కంచుకోటగా నిర్మిస్తామని రాబోయే ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గంలో ఏ అభ్యర్థికి టికెట్ ఇచ్చినా అతను గెలపొందాలంటే ఒక నందలూరు మండలంలోని 8 వేల నుండి 10 వేల వరకు మెజార్టీని వచ్చే రీతిలో ఇప్పటి నుంచే పునాదులు వేస్తున్నామని తెలిపారు. ఇది వారి స్వార్థం కోసం కాదని కేవలం పార్టీ మీద ప్రేమతో పార్టీ మీద అభిమానంతో ఆయన ఉన్నంతవరకు పార్టీ వెనక పడకూడదు అనే ఒక ఆశతో ముందుకు వెళ్తున్నానని వైకాపా నుండి వచ్చిన నాయకులు మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మి నరసయ్య టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య మద్దతు ఇస్తూ ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. బావజలం ఉన్న అందరిని కలుపుకొని రాబోయే రోజుల్లో విజయడంక మోగించి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి 20 సంవత్సరాల వరకు నందలూరు మండలంలో వైకాపాను భూపాతాలానికి, అనగతొక్కడానికి తెదేపా పార్టీ పునాదులు బలంగా వేస్తున్నామని తెలిపారు. మాకు ఏకైక నాయకుడు నారా లోకేష్ బాబు అని మేము రాజకీయాల్లో కొనసాగే అంతవరకు నారా లోకేష్ తోనే పని చేస్తామని ఆయన సారథ్యంలో కొనసాగుతామని. అది కాని రోజు వేరే పని చేసుకుంటామని రాజకీయాల్లో కొనసాగే పరిస్థితి ఉండదని మేడా విజయ శేఖర్ రెడ్డి తెలిపారు. పదవులు కోసమో నా స్వార్థం కోసం నేను ఎప్పుడు రాజకీయాలు చేయలేదని మాట ఇస్తే వెనక్కి పోయే నైజం నాది కాదని, అబద్ధాలు చెప్పే నైజం నాది కాదని. ముందు ఒక మాట వెనక ఒక మాట చెప్పే పద్ధతి కాదని కేవలం పసుపు జెండా పసుపు కండువా నారా లోకేష్ ఇదే మా ఆశయం ఇదే మా పద్ధతి ముందు ముందు రాజంపేట నియోజకవర్గంలో ఇదే కొనసాగుతాదని తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని రాజంపేట ప్రజలందరూ తెదేపా పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం అక్కిరెడ్డి గారి పల్లె కాలనీకి చెందిన ఎర్రబల్లె గంగులమ్మ (60) ఆదివారం గుండె పోటుకు గురికావడంతో వెంటనే కుటుంబ సభ్యులు కడపలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స తీసుకుంటూ మరణించారు సమాచారం తెలుసుకున్న మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి చరవాణి లో కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్నిచ్చారు అనంతరం దహన సంస్కారాల కోసం పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పోతిరెడ్డి క్రిష్ణారెడ్డి ద్వారా 5000 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో డీలర్ నారా ఎల్లయ్య, మల్లెం కొండయ్య పెంచలయ్య, పరుశురాముడు, లక్ష్మీ నరసయ్య శివయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకి మంగళసూత్రం బహుమానం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలం, రామాపురంమునిస్వామి కుమారుడు మునింద్ర లావణ్యల వివాహం సోమవారంజరిగింది. ఈ నేపథ్యంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ తరుపున మంగళసూత్రంబహుమతిగా అందజేసినట్లుపౌండేషన్ వ్యవస్థాప కులు తగాది రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారావినూత్నసేవాకార్యక్రమాలకుశ్రీకారంచుట్టడం ఆనందం ఉందన్నారు. మున్ముందుమరిన్నిసేవాకార్యక్రమాలకుశ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమం ఫౌండేషన్ సభ్యులు రమణ,చిన్ని,రెడ్డి బాషా పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ గ్రామాలకు స్మశాన స్థలాలు కేటాయించాలి



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం 24,02, 2025వ. తేదీన రాజంపేట డివిజనల్ సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ గ్రామాలకు స్మశాన వాటికలు మరియు స్మశానాలు ఉన్నవాటికి దారి సౌకర్యం అలాగే స్మశానాలకు సర్వే చేయించి హద్దులు చూపించాలి స్మశానాలు ఎక్కడ ఉన్నాయో ఎవరికి తెలియక ఎక్కడ ఖాళీ ఉన్నా స్థలాలను భూ కబ్జాదారులు ఆక్రమిస్తున్నారు కనుక ఎస్సీ ఎస్టీ గ్రామాలకు స్మశానాల లేక ఎవరైనా మరణించినప్పుడు వారిని వారినే స్మశాన వాటికిలోకి తీసుకుపోవాలన్నా అనేక ఇబ్బందులు పడుతూ అగ్రవర్ణాల దగ్గర దాడులకు పాల్పడుతూ ఎస్సీ ఎస్టీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు వర్షాకాలంలో వంకలో వాగుల్లో పూడ్చుకుంటూ ఇప్పుడు వంకలో వాగులు కూడా సదిలైపోయాయి కనుక తక్షణమే సబ్ కలెక్టర్ వారు ఎస్సీ ఎస్టీ గ్రామాలకు స్మశానాల కేటాయించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ భూ సంరక్షణ సమితి రాష్ట్ర నాయకులు గాలి శెట్టి మనోహర్ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోలమరెడ్డి మల్లికార్జున అంబేద్కర్ సేవా సమితి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మోచర్ల జనార్ధన తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** దేశమంతా ఒకే తరహాలో సంక్షేమ బోర్డు సౌకర్యాలు కల్పించాలని భవన కార్మికుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటియుసి కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో భావన కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రాజశేఖర్ రెడ్డి భవన కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలలో గాయపడిన, మృతి చెందిన వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు తిరిగి పునరుద్ధరిస్తే భవన కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుపై చట్టబద్రత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ జిల్లా అధ్యక్షులు చంద్ర,కార్యదర్శి ఈ సికిందర్,భవన నిర్మాణం కార్మికులు నరసింహులు,వెంకటయ్య, వెంకటేష్, సుబ్రమణ్యం, హుస్సేన్, బాలకృష్ణ, ప్రసాద్, జమాల్. రాముడు. రాము. రాహుల్ గఫూర్, రియాజ్, మహబూబ్ భాషా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్** : ఏపీ 108 అంబులెన్స్ ఉద్యోగులకు 26/11/2024వ తేదీన ప్రభుత్వం ఇచ్చినటువంటి రాతపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరామాంజులు ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. 108 ఉద్యోగుల సంఘము (సీఐటీయూ)రాష్ట్రకమిటీపిలుపు మేరకు సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ 108 అంబులెన్స్ సర్వీస్ లో నిస్వార్ధమైనటువంటి నిబద్ధతతో కూడిన విధులు నిర్వహిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుమూల గ్రామాలకు సైతం అత్యవసర వైద్య సేవలను అంది స్తున్న 108 ఉద్యోగులకు అత్యవసర, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వారిని తరలింపు విషయంలో గోల్డెన్ అవర్ కాన్సెప్ట్‌కు సంబంధించి ఐ.ఎఫ్.టి(ఇంటర్ ఫెసిలిటీ ట్రాన్స్పోర్ట్) కేసుల తరలింపుకు ప్రత్యేక వాహనాల ఏర్పాటు పై స్పష్టత లేకపోవడం కారణంగా గోల్డెన్ హెూవర్ కాన్సెప్ట్ నీరు గారే ప్రమాదాన్ని నివారించమని కోరుతున్నా మన్నారు. 108 సర్వీస్‌లో మండలానికి ఒక అంబులెన్స్‌ను విస్తరించే సమయంలో(జూలై 2020,)లో ఈ సర్వీస్ లోనికి వచ్చిన ఉద్యోగులు కరోనా వంటి ఆపత్కాల సమయంలో కూడా విశేష సేవలు అందించి అతి త్వరలో 5సంవత్సరాలు పూర్తి చేసుకొనే ముందుగానే(4సం" 8నెలలు) సాలరీ ఫిక్సేషన్ చెయ్యడం వలన వారు తీవ్రంగా నష్టపోయే అవకాశం కలదు కావున వారి యొక్క సేవలను,సర్వీస్ను పరిగణలోకి తీసుకొని స్లాబ్ అప్గ్రేడేషన్ ను ఆర్ ఈపిలో చేర్చడం లేదా కొత్త సర్వీస్ ప్రొవైడర్ 108 సర్వీస్ను చేపట్టే తేదీని కాకుండా 15/08/2025వ తేదీని ప్రామాణికంగా తీసుకొని స్లాబ్ ఫిక్సేషన్ చెయ్యాలని కోరుతున్నామని తెలిపారు. 108ఉద్యోగుల యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు,ప్రధానకార్యదర్శి యస్వి. రమణయాదవ్, బి.వి చలపతిలు మాట్లాడుతూ మినిట్స్‌లో తెలియపరిచిన విధంగా వాహనాలు, వాహన సిబ్బందికి కనీస వసతులతో కూడిన శాశ్వత భవనాల ఏర్పాటును ప్రభుత్వం వీలైనంత త్వరగా చేపట్టే విధంగా సంబంధిత ఆదేశాలు కోరుతున్నామని, 108 ఉద్యోగుల సేవలను గుర్తిం చిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ.నారా చంద్రబాబునాయుడు ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి అదనంగా నెలకు మరో 4వేల రూపాయలు ప్రకటించిన దృష్ట్యా ఆర్ ఈపిలో స్పష్టత లేకుండా ఉందని, ఆర్‌ఈపిలో 108లో సిబ్బందిని ఒక్కో వాహనంకు 2.4 రేషియోను 2.5 రేషియోకు మార్పు చెయ్యాలని మరియు అదనంగా బఫర్ సిబ్బందిని నియమించుకోవాలి అనే నిబంధనను ఆర్ ఈపిలో చేర్చాలని కోరుతున్నామని తెలియ జేశారు .అనంత రం డిమాండ్ లతో కూడిన వినతిపత్రం కలెక్టర్ కు అందజేసి ప్రభుత్వానికి సమస్యలు తెలిపి పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 108 ఉద్యోగులు వై. రామాంజులు, చంద్రబాబు, బాలాజీ, రవి ప్రకాష్, గోపాల్ రాజు, దయానంద్, అన్వర్ భాష, ప్రసాద్ రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో సిపిఐ నాయకుడి మృతి

– నివాళులర్పించిన సిపిఐ జిల్లా నాయకులు


**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట పట్టణంలోని బీ.సీ కాలనీ నివాసి,సిపిఐ నాయకుడు టి.వెంకటేష్ (59) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఇతనికి భార్య,ఒక కుమార్తె,కుమారుడు ఉన్నారు. వెంకటేష్ మృతి విషయాన్ని తెలుసుకొన్న సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు టి.కృష్ణప్ప, తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్, ఏఐటియుసి మండల కార్యదర్శి జి.రఘునాథ్,సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.అష్రఫ్ అల్లీ,ఏఐటియుసి జిల్లా నాయకులు బి.వేణుగోపాల్ రెడ్డి తదితరులు వెంకటేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి,ఎర్రజెండాను భౌతికకాయంపై కప్పి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటేష్ బీ.సీ కాలనీలోని పార్టీ శాఖ కార్యదర్శిగా,బుడగ జంగం సంఘానికి అధ్యక్షులుగా,హాకర్స్ యూనియన్ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పాటు పనిచేశారని,పార్టీ నిర్మాణం కోసం,బుడగజంగ కుటుంబాల అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయన



మరణం ఇటు పార్టీకి అటు బుడగజంగ కుటుంబాలకు చాలా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేష్ కుటుంబానికి అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.వెంకటరమణ, పి.మంజు నాథ్, జి.వెంకటేష్,మునినారాయణప్ప,సి.ఎన్.మంజునాథ్ ,మునియప్ప,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాగరణ మహోత్సవం

**ములకలచెరువు,మేజర్ న్యూస్** : మండలంలోని రామాపురం నందు వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాగరణ మహోత్సవానికి ఆలయ ధర్మకర్త ఆనంద్ కిషోర్ రామాపురం భక్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ బుధవారం ఉదయం ఐదుగంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతుందన్నారు. కలశ పూజ,గణపతి పూజ,నవగ్రహ పూజ, అభిషేకం,అనంతరం గోపూజ కార్యక్రమం నిర్వహించబడునన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శివనామ సంకీర్తన వాయిద్యాలు సమేతంగా జరుగునన్నారు. రాత్రి 9 గంటల నుండి శ్రీజి చిన్న బృందం బురకాయల కోటచే సాసవల చిన్నమ్మ కథ డ్రామా,మరుసటి రోజు ఉదయం మహా మంగళహారతి,తీర్థ ప్రసాద వినియోగములు గ్రామ ప్రజలు పెద్దలచే నిర్వహింపబడునన్నారు. ఉదయం ఐదున్నర గంట లకు పంచామృ తాభిషేకం,బిల్వార్చన మధ్యాహ్నం ఒంటిగంటకు పంచామృతాభిషేకం, అన్నాభిషే కం సాయంత్రం ఐదున్నర గంటలకు పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం కుంకుమార్చన జరుగునన్నారు. ఉదయం 11 గంటల నుండి తంబళ్లపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ద్వారకనాథరెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం జరగటానికి ముఖ్య కారకులు,సహాయకులు బేగం కేశవ సహాయంతో లైటింగ్ మరియు సౌండ్ సిస్టం సప్లయర్స్,కామాక్షి వేణుగోపాల్ పెద్దపాలెం ఆలయం అలంకరణకు పెయింటింగ్ కు సహకరించారు. బజంత్రీ విజయ కుమార్ బృందంచే ఐదు గంటలకు స్వామివారి మేలుకొలుపు కార్యక్రమం జరుగును. ప్రధా నార్చకులు వరుణ్,ఆలయ ధర్మకర్త ఆనంద్ కిషోర్ కుటుంబసభ్యులు కమిటీ సభ్యులు ఆహ్వానిస్తున్నారు.



## మానేవారిపల్లిలో అత్యంత వైభవంగా శివాలయం ప్రారంభోత్సవం

– హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని,రామసముద్రం మండలం, మానేవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు భువనేశ్వర్ రెడ్డి,రామకృష్ణారెడ్డి,గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయ ప్రారంభోత్సవానికి తెలుగు యువత శ్రీరామ్ చినబాబు,జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ కో–ఆర్డినేటర్ దారం అనిత,దారం హరిప్రసాద్,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్,ఒంటికొండ వెంకటేష్,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్, బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్, వెంకటేశ్వర యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందన్నారు. పరమశివుడి ఆశీస్సులతోమండలప్రజలు ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవిం చాలని ఆకాంక్షించారు. అనంతరంఆర్.జె.వెంకటేష్‌మాట్లాడుతూపరమ పవిత్రమైన మాఘమాసంలో మానేవారిపల్లెలో శివాలయం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ



ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ నాయకులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించి,తీర్థప్రసాదాలు అందజేశారు.

# దీక్షలకు మద్దతుగా గోపవరం తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా

గోపవరం, మేజర్‌న్యూస్ : రెవెన్యూ అధికారుల నుండి నిర్దిష్ట హామీ వచ్చేంతవరకు దీక్షలు విరమించం-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పి.పి కుంట గుడిసె వాసులకు ఇంటి పట్టాలు మౌలిక సౌకర్యాలు కల్పించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం పి.పి కుంట వద్ద గత సంవత్సర కాలంగా చిన్నపాటి గుడిసెలు రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని గత మూడు రోజులుగా పి.పి కుంట వద్ద జరుగుతున్నా రిలే నిరాహారదీక్షలకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో గోపవరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ సంవత్సర కాలంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొని అక్కడే జీవనం సాగిస్తున్న పేదల పట్ల రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పైపెచ్చు గుడిసెలను తొలగిస్తామని హెచ్చరికలు చేయడం చూస్తుంటే మరి మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా చేసిన అధికార ప్రతిపక్ష పార్టీ నాయకుల భూముల జోలికి ఎందుకు పోవడం లేదని గోపవరం మండలంలో మండల కేంద్రానికి సమీపము నుండి పి.పి కుంట వరకు అన్యక్రాంతమైన ఏ ఒక్క ఎకరమైన స్వాధీనం చేసుకున్నారా! పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయంగా వ్యవహరించడం తగదని రెవిన్యూ అధికారులకు తగధని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి రిలే దీక్షలు చేస్తున్న శిబిరాల వద్దకు వచ్చి




నిర్దిష్టమైన స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఆర్డీవో కార్యాలయం ముందు నిరవధిక దీక్షలకు పూనుకుంటామని ఆయన తెలిపారు గోపవరం మండలం జరుగుతున్న భూ కబ్జాలపై ఆక్రమణలపై పెద్ద ఎత్తున ప్రచురించారని అధికారులు స్పందించాలని కోరగా గోపవరంతాసిల్దార్ విబువన్ రెడ్డి గారు స్పందించి పేదల పక్షాన ప్రభుత్వాలు ఉంటాయని నేనెప్పుడూ ప్రజలకు అన్యాయం చేయాలని మీరు మీ యొక్క దరఖాస్తులు తక్షణం నాకు అందిస్తే పరిశీలించి అరుపుల జాబితాను జిల్లా కలెక్టర్ గారికి పంపి తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ రమణ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురయ్య శివ సుబ్బరాయుడు లక్ష్మమ్మ ఓబులమ్మ ప్రభాకర్ సుప్రజా రమాదేవి పాల్గొన్నారు.

# కొత్త రుచులకు చిరునామా అరుణాచల ఫుడ్స్



పులివెందుల, మేజర్‌న్యూస్: కొత్త రుచులకు చిరునామా అరుణాచల ఫుడ్స్ అని పలువురు ఆహార ప్రియులు ప్రశంసించారు. పులివెందుల పట్టణంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వారి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటుచేసిన అరుణాచల ఫుడ్స్ ను ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాస ప్రసాద్ సోమవారం లాంచనంగా ప్రారంభించారు. వ్యాపార అభివృద్ధికి తమ బ్యాంకు ఎంతో చేయూత అందిస్తుందని శ్రీనివాస ప్రసాద్ ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో అరుణాచల ఫుడ్స్ యజమాని నాగరాజు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ (మెయిన్ ) సీనియర్ మేనేజర్ శ్రీధర్, ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి, శశిధర్, అసిస్టెంట్ మేనేజర్ ఉమామహేశ్వరి, రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్ ఆర్ కె మేనేజర్ మహేంద్ర నాయక్, క్యాషియర్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

### ఏపీజీబీఆర్‌ఎం శ్రీనివాస్ ప్రసాదుకు ఘన సన్మానం

పులివెందుల పట్టణంలో ఏపీజీబీ ఆర్‌ఎం శ్రీనివాస ప్రసాద్‌కు సోమవారం ఘన సన్మానం లభించింది. అరుణాచల ఫుడ్స్ ను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన ముందుగా అమ్మవారి శాలలో శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస ప్రసాద్‌ను దుశ్యాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 10న చలో విజయవాడ మహాధర్నాను జయప్రదం చేయాలి : సిఐటియు

జమ్మలమడుగు,మేజర్‌న్యూస్: రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మైలవరంలోని మ్యూజియం వద్ద సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్ సోమవారం కరపత్రాలను అంగన్వాడి టీచర్స్ యూనియన్ నాయకులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ పట్టణ కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని రాష్ట్రంలో నెలకొన్న అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కాబోతున్న ఇంతవరకు అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించడంలో లోపం ఉందని తెలియజేశారు. ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిందని అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2014 నుండి వేతనాలు పెంచలేదు. 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటి అమలు చేయాలని చేసిన తీర్పు ఇంకా అమలు చేయలేదు. అంగన్వాడి వర్కర్స్‌కి వేతనాలు పెంచి కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రాట్యూటీ అమలు చేయాలని, 3-6సంవత్సరాల పిల్లలకు ఈ కేవైసీ రద్దు చేయాలని పెండింగ్‌లో ఉన్నటువంటి టి.ఎ, డి.ఎలు అమలు చేయాలని ఏర్పాటుకు హెల్పర్‌లకు ప్రమోషన్ ఇవ్వాలని అంగన్వాడి సెంటర్ల వద్దకే రేషన్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమానమే తన అమలు చేయాలని డిమాండ్ చేశారు అంగన్వాడి కార్యకర్తల డిమాండ్స్ నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఏ.వినయ్ కుమార్, సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభించండి

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లె, మేజర్ న్యూస్ : ఐదు మండలాల కూడలిగా ఉన్నటువంటి వేంపల్లి ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ భాజపా అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి గారు కోరారు ఈ మేరకు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గోపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ బస్టాండ్ పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్న ప్రారంభించకపోవడంతో ప్రయాణికులు ప్రజలు మరుగుదొడ్లకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కావున ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లుగా చెప్పారు ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆర్‌ఎం గారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# ప్రతిరోజు అసెంబ్లీకి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెళ్లాలి

### .ప్రజల పక్షాన పోరాడాలి..
### అసెంబ్లీ ప్రారంభమైన ఏడు నిమిషాలకి వైసీపీ వాకౌట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే
### పులివెందుల నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

పులివెందుల మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యానికి అత్యంత విలువైన వేదికను వైయస్ జగన్ నిర్వీర్యం చేస్తున్నారని. ప్రజల పక్షాన పోరాడి ప్రజల మన్నలను పొందాలి కానీ లేని రాణి ప్రతిపక్ష హొదా కోసం సభను వాకౌట్ చేయడం దుర్మార్గమని మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన రోజు అసెంబ్లీకి పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పొయ్యారు మళ్లీ ఈరోజు పోయి కేవలం ఏడు నిమిషాల్లో వాకౌట్ చేయడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్రానికి ప్రత్యేక హొదా గురించి, సూపర్ సిక్స్ ఫథకాలు,పులివెందుల నియోజకవర్గ సమస్యల గురించి పోరాడాల్సింది పోనీఇచ్చి వ్యక్తిగత ప్రతిపక్ష హొదా అడగటం లేని బలాన్ని రాని బలాన్ని వైసీపీని ప్రతిపక్ష హొదా ఎలా ఇస్తారని ఆ మాత్రం కూడా అవగాహన లేకుండా జగన్మోహన్ రెడ్డి దానికోసం పోరాటం చూస్తే ఆయనకు ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని ధ్రువ కుమార్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం ఒక సభ్యుడు 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు వేయవచ్చని నిబంధనలో ఉంది కాబట్టి ఈరోజు తన స్వార్థం కోసం వచ్చాడే తప్ప ప్రజల సమస్యలు వెలుగెత్తుదామని వారికి అండగా ఉందామని ఏ కోశానా మచ్చుకైనా జగన్ లో కనపడటం లేదని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు గెలిచినా ఈరోజు ప్రభుత్వాన్ని ముప్పతిప్పుల పెట్టించే వాళ్ళమని ఇకనైనా జగన్మోహన్ రెడ్డి గారు బేషజాలకు పోకుండా అనేక కోట్లతో ప్రజాదనంతో నిర్వహిస్తున్న అసెంబ్లీకి వెళ్లి ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల ప్రభుత్వాన్ని నిడదీస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి తెలియజేశారు.



# ఈనెల 27న తిరుపతిలో రాయలసీమ పొలికేకకు తరలి రావాలి : డాక్టర్ కుంచం పిలుపు



కడప, మేజర్‌న్యూస్ : ఈనెల 27 తేదీ న తిరుపతి నగరం చైతన్య పురం, ఆటోనగర్ దగ్గర ఆర్ సి ఆర్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణలో జరిగే రాయలసీమ పొలికేక కు భారీగా తరలి రావాలని డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తరతరాల రాయలసీమకు జరిగే అన్యాయాలను చాటి చెప్పేందుకు రాయలసీమ పొలికేక కు భారీగా తరలి రావాలని ఆయన కోరారు. ప్రస్తుతం పాలకుల రాజధానిని విజయవాడనే ఖరారు చేస్తుంటే నోరు మెదపని రాయలసీమ నాయకులను చీమకు వెన్నుపోటు పొడిచినరని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న సోనియా గాంధీ యూపీఎస్ చైర్పర్సన్ సమగ్రహాల నుండి మంత్రుల ఆనాడు నోరు మెదపకపోవడం వల్లే రాష్ట్రం రెండు ముక్కలు అయింది ఆనాడే మూడు ముక్కలు చేసి ఉంటే బాగుండేది ప్రస్తుతం పరిస్థితుల్లో సీమ నాయకులు ఫలం ఇవ్వకపోతే ప్రత్యేక రాష్ట్రమే శరణ్యం అన్నారు. సీమ ద్రోహులకు ప్రజలు సమాధులు కట్టే కాలం రాకముందే కళ్ళు తెరవండన్నారు. అందుకు గాను 27న జరిగే రాయలసీమ పొలికేక కు రాయలసీమలో ఉండే నాయకులు ప్రజా సంఘ నాయకులు పార్టీలకు అతీతంగా కదలి వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

# ఆప్కాస్ సంస్థను రద్దు చేసే నిర్ణయాన్ని రాష్ట్ర మంత్రి మండలి ఉపసంహరించుకోవాలి

**ఆప్కాస్ రద్దు-ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు- ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలి.**

**ఉద్యోగ భద్రత కోసం ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞాపన చేసిన కార్మికులు**




బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ 2025 ఫిబ్రవరి 24వ తేది పొరుగు సేవల కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6వ తేదీ జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పోస్ట్ కార్డుల ద్వారా తమ విజ్ఞాపన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 6వ తేదీ జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్‌లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని,ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని, పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్‌కి దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీత భత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదని, ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారని,జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని, కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుల దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధించేవారని, ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దుచేసి, దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టిందని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరూ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని, కానీ ఫిబ్రవరి ఆరో తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశం అందుకు భరోసా ఇవ్వకపోగా ఆప్కాస్ సంస్థను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతుందనే ప్రచారం జరగటం తీవ్ర విచారకరమని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి -సమాన వేతనం,శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని పోస్ట్ కార్డుల ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వహక అధ్యక్షులు దియ్యాల హరి, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేలు ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్,తేళ్ల కిరణ్ కార్మికులు కృష్ణయ్య, రంగనాయకులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావన లేక పోవడం దురదృష్టకరం



వేంపల్లె, మేజర్‌న్యూస్: శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఆర్థిక అంశాలపై ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి చెప్పారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ప్రముఖ పాత్రను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు పోషించారని చెప్పారు. అలాగే ఉద్యోగుల ఆకాంక్షలైన వేల కోట్ల రూపాయల బకాయిల చెల్లింపు, 12వ వేతన సవరణ ఏర్పాటుపై గవర్నర్ ప్రసంగంలో లేక పోవడం శోచనీయమన్నారు. అలాగే కమిషన్ నియామకం, మధ్యతర భృతి ప్రకటన, కేంద్రం యుపిఎస్ ప్రకటించిన పరిస్థితులలో గత పాలకలు ప్రకటించిన జిపిఎస్ విధానాలను సమీక్షించడం అనేది కూడ లేదన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఉద్యోగులకు పదవి విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించేలా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే ప్రకటన కూడ చేయలేదని విమర్శించారు. ఆర్థికపరమైన అంశాలపై చర్చిస్తారని ఎన్నో ఆశలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యా యులకు గవర్నర్ ప్రసంగంలోనే ప్రభుత్వం నిరాశ పరిచిందని చెప్పారు. 6 నెలల పాటు పాలనా పరమైన సమస్యలను అధిగమించి అనంతరం ఉద్యోగులకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తారని ఆశించారని చెప్పారు. కాని వచ్చే ఎడాది కోసం రూపొందించే బడ్జెట్ లో ఉద్యోగుల ఆర్థిక సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతుందని ఎంతో ఆశగా ఎదురు చూడగా ఆశలు ఆడి ఆశాలు అడినట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరటమే శరణ్యమని ఆయన చెప్పారు.

# నూతన గృహ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండలం కృష్ణంగారి పల్లె గ్రామం లో పురుషోత్తం రెడ్డి నూతన గృహప్రవేశమనకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమా దేవి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులు అందించిన తాంబూలాన్ని ఆమె అందుకున్నారు.

# గవర్నర్ ప్రసంగంలో పసలేదు

**జగన్‌కి ప్రజా శ్రేయస్సు కన్నా.. పదవులే ముఖ్యం - అనర్హత వేటు తప్పించుకునేందుకే సభ కు వెళ్లారు**

**దమ్ముంటే రేపటి నుంచి అసెంబ్లీ కి వెళ్ళాలి. లేకుంటే సభ్యత్వాలకు రాజీనామా చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్ : సోమవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగంలో పస లేదని, దిశా-నిర్దేశం అంతకన్నా లేదు. అన్ని అర్ధసత్యాలు, పూర్తి అబద్ధాలు. సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన లేదు. సంక్షేమం, పునరుజ్జీవనం అంటున్నారే కానీ ఎప్పటి నుంచి అమలు చేస్తారో క్లారిటీ లేదని పులివెందుల కాంగ్రెస్ నాయకులు వేలూరు శ్రీనివాసుల రెడ్డి విమర్శించారు. ఆయన పులివెందులలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన గ్యాస్ సిలిండర్ తప్పా మిగతా 5 హామీలపై స్పష్టత లేదన్నారు. మనుషులు, వనరులు, చేపలు అంటూ సామెతలు చెప్పారు తప్పిస్తే.. బాబు గారి విజన్ 2047కి దమ్ము లేదని, 8 నెలల పాలన కాలయాపన తప్పా ఎక్కడా కమిటిమెంట్ కనిపించలేదన్నారు. హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందన్నారు. రూ.6.5లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి ఎక్కడొచ్చాయన్నారు. 4 లక్షల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎవరికిచ్చారన్నారు. తొలి సంతకం పెట్టిన డీఎస్సీకి అసలు నోటిఫికేషన్ అయినాఇచ్చారా అని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఎప్పుడు చెల్లించారన్నారు. కొత్త సీసాలో పాత సారా అనే సామెత లెక్క కూటమి మ్యానిఫెస్టోనే గవర్నర్ గారు చదివారు తప్పిస్తే కొత్త అంశాలు ఒక్కటి లేవన్నారు. ఇక జనాలు ఛీ కొడుతున్నా వైసీపీ అధ్యక్షులు జగన్ తీరు మాత్రం మారలేదున్నారు. 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి 11 నిమిషాలు ఉండటానికా అసెంబ్లీకి వచ్చారా అన్ని ప్రశ్నించారు. ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హొదానే ముఖ్యమా అని పేర్కొన్నారు. సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో అటెండెన్స్ కోసం వచ్చారా? కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హొదానే కావాలా ? ప్రజల శ్రేయస్సు కంటే.. మీకు పదవులే ముఖ్యమని అసెం బ్లీ సాక్షిగా నిరూపించుకున్నారు. వైసీపీ సభ్యులకు పదవులు ముఖ్యం కాదు అనుకుంటే..ప్రజాసమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే .. మంగళ వారం నుంచి అసెంబ్లీకి వెళ్ళాలని కోరుతున్నాం. సభకు వెళ్ళే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు రాజీనామాలు చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఘనంగా నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో స్పోర్ట్స్ మీట్ వేడుకలు



కడప మేజర్ న్యూస్ : కడప నగరంలోని బిల్డప్ సర్కిల్, దుర్గమ్మ ఆలయం దగ్గర ఉన్నా నారాయణ పాఠశాల సిడిపి విడిపి నందు స్పోర్ట్స్ మీట్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప నారాయణ విద్యాసంస్థల ఏజీఎం చెన్నకేశవ రాజు పాల్గొని క్రీడలు యొక్క ప్రాముఖ్యత గురించి పిల్లలకు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు.అదేవిధంగా హానరబుల్ గెస్ట్ ఆర్ ఐ రామకృష్ణ శర్మ పాల్గొని క్రీడలు మనలో ఉన్న టాలెంట్ ని బయటపెడుతుంది అని కొన్నీ ముఖ్యమైన విషయాలను చెప్పారు. ఈ కార్యక్రమం లో మూడు పాఠశాలల ప్రిన్సిపాల్ లు ఏ.కల్పన, కవిత,చంద్రశేఖర్, కో- ఆర్డినేటర్స్ వినోద్ కుమార్, జెరూషషబానా, ఏవో రవి కాంత్, విజయ్,హేమంత్ రెడ్డి, ఏడి తాజుద్దీన్, కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# రామ సుబ్బమ్మను పరామర్శించిన ఉమాదేవి



తొండూరు మేజర్ న్యూస్ : తొండూరు మండలం క్రిష్ణంగారిపల్లె గ్రామానికి చెందిన సూర్య నారాయణ రెడ్డి భార్య రామసుబ్బమ్మ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి సోమవారం ఆమె నివాసానికి వెళ్లి రామసుబ్బమ్మను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేంత వరకు బాగా చూసుకోవాలని వారికి తెలియజేశారు.

# పిల్లల్లో సృజనాత్మకతను వెలిగితీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదం

## ఎంఈఓలు కాశయ్య, బాలఅంకిరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని ఓఎల్ఎఫ్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులచే సెన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓలు కాశయ్య, బాల అంకిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. చిన్న వయసు నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఓఎల్ఎఫ్ ప్రాథమిక స్కూలు నుందు విద్యార్థులచే సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రైమరీ పాఠశాలలో తొలిసారిగా మంచి ప్రదర్శన ఇచ్చిన ఓఎల్ఎఫ్ ప్రాథమిక పాఠశాల సిబ్బందిని అధికారులు అభినందించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి లు జనార్ధన్ మరియు నరసింపులు, ఓఎల్ఎఫ్ సుపీరియర్ సిస్టర్ మాణిక్యమ్మ, సిస్టర్ విజయరాణి, విజయ భారతి, హై స్కూల్ హెచ్ఎం ఆరోగ్యరాణి, ప్రైమరీ స్కూల్ సిస్టర్ జెసింతా మరియు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# స్వర్గీయ నాగమునిరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



వేంపల్లి మేజర్‌న్యూస్: వేంపల్లి కాపు వీధికి చెందిన సింగా రెడ్డి నాగ మునిరెడ్డి అనారోగ్యం తో స్వర్గస్థులు అయ్యారు. ఈ విషయం తెలిసి రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్ర మణ్యం, అమర్ నాథ్ రెడ్డి,బాబు, ఉత్తన్న, రమణ, నాగరాజు, వినయ్ తదితరులు వెల్లి శ్రద్ధాంజలి ఘటించారు.నాగ మునిరెడ్డి పవిత్రాత్మ కు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రతిపక్ష హోదా అడగడం అవివేకం, మూర్ఖత్వం

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి మేజర్ న్యూస్:వైకాపా పార్టీకి ప్రతిపక్ష పార్టీ హోదా,జగన్ కు ప్రతిపక్ష నాయకునీ హోదా ఇవ్వాలని వైకాపా ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు గవర్నర్ ప్రసంగం సందర్భంగా నినాదాలు చేయడం,వాక్ ఔట్ చేయడం అవివేకం,మూర?త్వం,పిల్ల చేష్ట అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం ఒక పార్టీకి ప్రతి పక్ష పార్టీ హోదా ఇవ్వాలంటే మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో 10 శాతం శాసన సభ్యులు ఆ పార్టీకి వుండాలి. ఆ ప్రకారంగా వైకాపా పార్టీకి 18 మంది ఎమ్మెల్యే లు వుండాలి. కానీ 11 మంది మాత్రమే వున్నారు.అందువల్ల వైకాపా కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే లో సంఖ్య. 26. మూడు తక్కువ. అందువల్ల ప్రతి పక్ష హోదా ఇవ్వలేదు.2019 లో లోక్ సభలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 54 మంది ఎంపీ లు వుండాలి కాంగ్రెస్ కు 52 వుండేవారు అందువల్ల కాంగ్రెస్ కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. ఇది తెలిసి కూడా వైకాపా నాయకులు పదేపదే ప్రతిపక్ష హోదా అడగడం సమంజసం కాదని తులసి రెడ్డి అన్నారు.

### గవర్నర్ ప్రసంగం ఆత్మ స్తుతి, పరనింద



కూటమి ప్రభుత్వం రాసివ్వగా గవర్నర్ గారు చదివిన ప్రసంగం ఆత్మ స్తుతి, పరనింద, సొంత డబ్బా వాయించు కోవడం గా వుందనీ తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. 2047 స్వర్ణాంధ్ర గురించి మాట్లాడడం విడ్డూరం.అప్పటికి ఎవరుంటారో, ఏ పార్టీ లు వుంటాయో కూడా తెలియదు. స్వచ్ఛాంధ్ర మాటల్లోనే. ఆచరణలో మురికాంధ్ర. సంపద కేంద్రాలు దరిద్ర కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయి. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని చెప్పడం పచ్చి అబద్ధం. తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ కే 8 నెలలైనా దిక్కు లేదు. రాష్ట్రం మధ్యాంధ్ర, డ్రగ్గాంధ్ర, జూదాంధ్ర,గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా తయారయింది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం రాసిచ్చిన గవర్నర్ చదివిన ప్రసంగం పిట్టల దొర ప్రసంగం మాత్రమే.

# నేటికీ మూఢ నమ్మకాల్లో మగ్గుతున్న గ్రామీణులు

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఆధునిక సాంకేతిక విజ్ఞానం లో విహంగవీక్షణం చేస్తూ రాతియుగం నుండి రాకెట్ యుగంలోకి పెట్టి అన్ని రంగాల్లో విజ్ఞానాత్మకంగా అభివృద్ధి చెంది ప్రపంచ దేశాలతో పోటీగా సాటిగా నిలుస్తున్న మన భారతదేశంలో నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు ఉండడం బాధాకరమైన విషయం పూనకాలు చేతబడి బాణామతి మూర్ఛలు దెయ్యం పట్టడం అమ్మవారు ఆవహించడం లాంటి మూఢాచారాలు అజ్ఞానంతో కూడిన జబ్బులతో గ్రామీణ ప్రాంత ప్రజలు మగ్గుతున్నారు గ్రామీణుల్లో కనిపించే ఈ రకమైన విచిత్ర మానసిక వ్యాధులకు చాలావరకూ నిరక్షరాస్యత అజ్ఞానం మూఢ నమ్మకాలు కారణం అయితే చాలామంది గ్రామీణులు వీటిని నేటికీ నమ్మడమే కాకుండా నిజమని భావించి వాటిని ప్రచారం కూడా చేయడం వల్ల ఇవి తరతరాలుగా అలా నిరాటంకంగా కొనసాగుతూ ఉన్నాయి ఈ మూఢచ్చారాలను నమ్మడం వల్ల అన్ని విధాలుగా నష్ట పోవడమే కాకుండా ఒక్కోసారి ప్రాణాలు కూడా పోగొట్టుకోవడం జరుగుతున్నది ప్రస్తుతం శాస్త్రవేత్తలు కనిపెట్టిన ఎన్నో మందులతో మరణాల శాతం తగ్గిపోయింది మనిషి ఆయుష్షు పెరిగింది ఇవన్నీ మన కళ్ళ ఎదురుగా కనిపించే కఠోర సత్యాలే కానీ అమ్మవారికి బలి ఇస్తే రోగాలు తగ్గిపోతాయి అని విశ్వసించే వారి సంఖ్య అధికంగానే ఉండటం దురదృష్టకరం ప్రజలను కాపాడే దేవతలు బలులు కోరరు అలాగే తేలు పాము కాట్లకు గ్రామీణ ప్రాంతాల్లో మంత్రాల మీద ఆధార పడుతుంటారు ఈ మంత్రాల వైద్యం వల్ల అదృష్టవశాత్తు బ్రతికి బట్ట కడితే సరి లేకపోతే అంతే సంగతులు ఆసుపత్రులకు వెళ్లకుండా నేటికీ మూర?ంగా ప్రాణాలు పోగొట్టుకున్న వారి సంఖ్య తక్కువేమీ కాదు ఇక అమ్మవారికి మీదు కడితే ఆటలమ్మ నూగులమ్మ తట్టు మొదలైనవి రావని భావించక సరైన ఈ సమయంలో తగిన టీకాలు వేయించుకుంటే ఇలాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చు కాగా చాలా అంటురోగాలు అపరిశుభ్రత వల్ల వస్తాయి మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విజృంభించి మలేరియా లాంటి జ్వరాల వ్యాప్తికి తమవంతు సహకారాన్ని అందిస్తాయి ఇక ఈగలు చేసే చేటు సరే సరి పరిశుభ్రంగా మన ఇల్లు ఇంటి పరిసరాలు వీధులు గ్రామాలు ఉంటే అంటురోగాలు ఆమడ దూరంలో ఉంటాయి మనం దయ్యాలు అనుకునేవి కూడా మానసిక రోగాలే వాటికి మానసిక వైద్యులు చక్కని చికిత్స చేసి తగిన మందులతో నయం చేస్తారు ఇక వేప చెట్టును ఎల్లమ్మ గా పూజించడం అంటే చెట్లతో వ్యాధులు నయం చేసుకోమని వాతావరణ కాలుష్య నివారణకు చెట్లు నాట మని మన పెద్దలు తెలిపారు కాగా మూలికలు రోగాలను నయం చేస్తాయి కానుక చెట్లు క్షయ వ్యాధిని తగ్గిస్తాయి అలాగే తులసి చెట్టు మానవాళికి ఎంతో మేలు చేసే ఓజోన్ అనే మహా ప్రాణ వాయువును విడుదల చేస్తుంది ప్రతి విషయాన్ని గుడ్డిగా అనుసరించక విజ్ఞానంతో విచక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం వైద్యుల సలహాలు పాటించడం అన్ని విధాలా ఉత్తమం కాగా ఇప్పటికీ కొన్ని తెగల ప్రజలు ఆసుపత్రి ముఖం కూడా చూడకుండా భూత వైద్యుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు మంత్రగాళ్ళు భూత వైద్యులు అభూత కల్పనలతో తమ పబ్బం గడుపుకుంటున్నారు అనాగరిక ఆచారాలకు నిలయమైన మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ వైద్యులు పనిచేయడానికి ప్రోత్సాహకాలు వసతులు కల్పించాలి అలాగే స్వచ్ఛంద సంస్థలు సమాచార ప్రసార సాధనాల ద్వారా వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించి చైతన్యాన్ని కలిగించి మూఢాచారాల కు చరమగీతం పలికి నప్పుడే గ్రామీణులు ప్రగతి పథంలో పయనించే అవకాశం ఉంది.

# ప్రతి మహిళ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప,మేజర్‌న్యూస్ : ప్రతి మహిళ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ని సభాభవన్ నందు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు సందర్భంగా... "ఆర్థిక ప్రణాళిక, సేవింగ్ మరియు రిస్క్ మేనేజ్మెంట్, ఆర్థిక వృద్ధి కోసం రుణ సదుపాయాలు" అంశాలపై భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు ప్రచురించిన కరపత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం అనేది భారతీయ రిజర్వ్ బ్యాంకు ద్వారా ప్రతి సంవత్సరం కీలక అంశాలపై కల్పించడం జరుగుతోందని అన్నారు. ఈ నెల 24 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ప్రతి మహిళ బాధ్యతాయుతంగా రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్ణీత సమయానికే రుణాలు చెల్లించి మంచి క్రెడిట్ స్కోర్ పొందాలన్నారు. తెలివిగా నడుచుకుంటూ, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు. ముఖ్య అవసరాలను సరిగ్గా గుర్తించాలని అన్నారు. నెలసరి బడ్జెట్ ని ప్లాన్ చేసుకొని పొదుపు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి మహిళ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పిడి కిరణ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి శివాలయంలో విస్తృత ఏర్పాట్లు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట మండలం మునక ప్రాంతాలైన బందారు పల్లె, కుడమలూరు గ్రామ సమీప కొండపై అతి పురాతనంగా వెలిసి ఉన్న శ్రీ కామాక్షమ్మ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. పర్వదిన సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయం వెలుపల భాగంలో చలువ పందిళ్లు, రంగవల్లికలు, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలంకరణలు, ఆలయంలో రకరకాలైన పుష్పాలంకరణలతో ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నారు. అదేవిధంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వాహనాల్లో వస్తారు కావున వాహన ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నారు. క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అతి పురాతనంగా ఇరు గ్రామాల నడుమ కొండపై శివాలయం వెలిసిందని ఎంతో మహిమాన్వితమని ప్రతి సోమ వారము విశేషంగా అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పురాతనమైన శివాలయం కావడం చేత మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విశేషంగా వచ్చే భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వామివారికి బుధవారం ఉదయం నుంచి అర్చకుల ఆధ్వర్యంలో విశేషంగా పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరము ఉదయం 9:30 నుంచి10:30 నిమిషాల వరకు ఆలయ అర్చకులు ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ ( బాలు స్వామి) ఆధ్వర్యంలో వేదమంత్రాలు నడుమ శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని అనంతరము కళ్యాణాన్ని తిలకించేందుకు ఆలయానికి వస్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుతుం దని, భక్తులకు ఆలయ ప్రవేశం, తీర్థ ప్రసాద వితరణ పంపిణీ చేస్తామన్నారు. సాయంకాలం భక్తులకు ఆలయ ప్రవేశం రాత్రి కళాకారులచే భజన, భరత నాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. లింగోద్భవ కాలంలో పరమశివునికి ప్రత్యేకంగా అభిషేకము నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ అర్చకులు, గ్రామ పురోహితులు ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ (బాలు స్వామి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కావున మండల ప్రజలే కాకుండా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులందరూ మహాశివరాత్రి పర్వదినంలో మహిమాన్వితమైన శ్రీ కామాక్షమ్మ సమేత మల్లేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి పై కార్యక్రమాలన్నీ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరడం జరిగింది.